# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 18, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




# శివోహం

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా నేడు జరగబోయే అఖండ మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలన్ని ముస్తాబయి భక్తులతో కిటకిటలాడుతున్నాయి. మాఘ మాసంలోని త్రయోదశి, చతుర్దశి కలిసి శనివారం రావడం .. అది మహాశివరాత్రి నాడు కావడం .. గత 6 సంవత్సరాల తరువాత రాబోయే ఈ శివరాత్రికి అఖండ శివరాత్రిగా వేదపండితులు ఉద్ఘాటిస్తున్నారు. శని దేవుడికి ప్రీతి పరమైన రోజు శనివారం మహాశివరాత్రి కావడం వలన భక్తులు శనీశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఈశ్వరుడికి ప్రీతిపాత్రుడు శనిశ్వరుడి కరుణ పొందుతారు.

**శివనామస్మరణతో మారుమోగుతున్న శైవక్షేత్రాలు**

**శివరాత్రి మహోత్సవ వేడుకలకు ముస్తాబైన శివాలయాలు**

**ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీసుల పటిష్ట బందోబస్తు**

**6 సంవత్సరాల తరువాత అఖండ మహా శివరాత్రి**

శనివారం ఉదయం నుండి శనిగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శనీశ్వరుడిని తలుచుకుంటారు. శనీశ్వరుడికి అష్టోత్తర పూజలు నిర్వహించి అనంతరం శివుడిని కొలువడం వలన సకల శుభాలు కలుగుతాయని, శనిగ్రహ బాధలు తొలుగుతాయని హిందువుల ప్రగాఢ విశ్వాసం. ఈ సంవత్సరం భద్రాచలం పట్టణం స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయం సమీపంలో 20 అడుగుల ఎత్తులో మహాశివలింగంను బ్రహ్మకుమారి శాఖ వారి ఆధ్వర్యంలో భక్తుల దర్శనార్థం నిర్మించారు. జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ నీలిమ, సీ.ఐ నాగరాజురెడ్డి సమక్షంలో మహా శివలింగం దర్శన

2 లో..



2 లో..

# బరితెగించిన.. గంజాయి స్మగ్లర్లు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం గంజాయి స్మగ్లర్‌లకు కేంద్ర బిందువుగా మారింది. గత వారం రోజుల నుండి పరిశీలిస్తే గంజాయి స్మగ్లర్‌లు బరితెగించి ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్ర రాష్ట్రాల నుండి భద్రాచలం చెక్‌పోస్టుల మీదుగా వివిధ వాహనాలలో నిత్యం గంజాయి సరఫరా చేస్తూనే ఉన్నారు. అధికారులు ముందస్తు సమాచారం ఉంటే తప్పా పకడ్బందీ తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణాను నిర్మూలించిన దాఖలాలు కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. శుక్రవారం భద్రాచలం చెక్‌పోస్టు మీదుగా తరలివెళ్లిన టిఎన్22డీఆర్5953 అను నెంబర్ తమిళనాడుకు చెందిన వాహనంలో సుమారు రూ.60 లక్షలు విలువ చేసే 300ల



**ఎక్సైజ్ సిబ్బంది అలసత్వం... స్మగ్లర్ల పాలిట వరం**

**ఎరగా మారుతున్న అమాయకులు**

**స్మగ్లర్‌ల ఆధిపత్య పోరే .. అధికారులకు ముందస్తు సమాచారమా ...?**

**పేరుకే చెక్‌పోస్టులు .. నామమాత్రపు తనిఖీలు**

**సిబ్బంది కొరత .. అధికారుల నిర్లక్ష్యమా ..?**

**గంజాయి సరఫరాకు కేంద్రంగా మారిన భద్రాద్రి**

**వివిధ ప్రాంతాల్లో ఒక్కరోజే కోటి రూపాయల విలువ గల గంజాయి పట్టివేత**

# పొంగులేటిని విమర్శించడం అంటే సూర్యుని మీద ఉమ్ము వేసినట్టే...!

7లో...

**విలేకర్ల సమావేశంలో పొంగులేటి వర్గీయులు**

**తాతా మధు జిల్లా అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఎదిగిన తీరు మాకు తెలియదా?**

**పిల్లికి భిక్షం పెట్టని వాడు కూడా ఈ రోజు శీనన్న గురించి మాట్లాడుతున్నాడు**

**హుజూరాబాద్, మునుగోడులో ధన రాజకీయాలు చేసింది మీ నాయకుడు కాదా?**

ఖమ్మం, ప్రభాతవార్త

పిల్లికి భిక్షం పెట్టని వాడు కూడా ఈ రోజు శీనన్న గురించి మాట్లాడుతున్నాడని, శీనన్నను విమర్శించడం అంటే సూర్యుని మీద ఉమ్మివేసినట్టేనని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వక్తలు పేర్కొన్నారు. గత వారం పది రోజులుగా బీఆర్ఎస్ నేతలు

# అధికారుల దోబూచులాట



2లో...

**ప్రభుత్వ భూమిని కాపాడేది ఎవరు.?**

**రెవెన్యూనా.? ఇరిగేషనా.?**

**మున్సిపాలిటీనా.?**

**ఆ భూమితో మాకు సంబంధం లేదంటూ తప్పించుకుంటున్న వైనం**

**ఇక ఆ భూమికి రక్షణ ఎవరు కల్పిస్తారు.?**

**కబ్జాలకు పరోక్ష కారణం అధికారులేనా.?**

**అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

'కవరమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం'.. అన్న సామెతలా ఉంది ప్రస్తుతం అధికారుల తీరు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోంది మహాప్రభో అంటూ ప్రజలు గగ్గోలు పెడుతున్నా అసలు అది మా లిమిట్స్‌లో లేదు...మాకు సంబంధం లేదంటూ మాకు సంబంధం లేదంటూ మున్సిపాలిటీ.. ఇరిగేషన్... రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. అయితే అసలు ఈ భూమి ఎవరికి సంబంధించింది... ఈ భూమికి రక్షణ ఎవరు కల్పిస్తారు... అసలు ప్రభుత్వ అధికారులు ఎందుకు తప్పించుకుంటున్నారంటూ ప్రజలు ప్రశ్నించడంతో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా చిన్న జాగాలో ఓ గుడిసె వేసుకొని జీవిద్దామని అనుకునే నీరుపేదలు ప్రభుత్వ జాగాలో పాకలు వేసుకుంటే వెంటనే అధికారులు అక్కడికి ప్రత్యక్షమై ఎవడ్రా మిమ్మల్ని

# ఐదెకరాలు ఎలా సరిపోతాయి..?



7లో...

**వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో స్థలాలు ఇవ్వాలి**

**ముందుగా విధివిధానాలు వెల్లడించాలి**

**జర్నలిస్టులను గందరగోళం పరిచే చర్యలు విడనాడాలి**

**పారదర్శకంగా స్థలాల కేటాయింపు జరగాలి**

**జర్నలిస్టులకు మద్దతుగా నిలస్తున్న సీపీఎం**

**విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా**

# శివోహం

కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం జ్యోతి ప్రజ్వలన చేసి శివరాత్రి కార్యక్రమాలను ప్రారంభించారు. అదేవిధంగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శివాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య సమేత శివపార్వతుల విగ్రహాన్ని ఆలయాన్ని దేవస్థాన ఈవో ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో దేవస్థాన పరిసర ప్రాంతమంతా శుభ్రపరుస్తున్నారు. ప్రత్యేక విద్యుత్ కాంతులతో అలంకరణ నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి మంచినీటి వసతి, వాహనాల పార్కింగ్ చేసుకొనుటకు ఖాళీ స్థలాలను కేటాయిస్తున్నారు. పోలీసులు బందో బస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవే క్షిస్తున్నారు. దేవస్థానాల సిబ్బంది భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేశారు. భద్రాచలం డివిజన్‌లోని భద్రాచలం, బూర్గంపహాడ్ మండలం మోతెగడ్డ, దుమ్ముగూడెం మండలం నర్సాపురంలోని చిన్నఅరుణాచలం, చర్ల మండలంలోని తేగడ గ్రామంలో భద్రకాళి వీరభద్రస్వామి ఆలయాలకు వేలాది మంది భక్తులు పోటెత్తి హరిహర మహాదేవ శంభోశంకర స్మరణతో ఈశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, నిర్వహిం నున్నారు. భక్తుల



తాకిడిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రత ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం గాంధీనగర్ నందు శ్రీఉమా రామ లింగేశ్వర స్వామి వారి మందిరంలో మహాశివరాత్రి ఉత్స వాలను అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్స వాలకు ఐటీసీ పీఎస్‌పీడీ, సారపాక చుట్టు పక్క ప్రాంత ప్రజలు వందలాది సంఖ్యల పాల్గొన్నారు. శ్రీకృ ష్ణమందిర ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీఉమా రామ లింగేశ్వర స్వామి వారికి ఉదయం 5 గంటల నుండి 11 గంటల వరకు అభిషేకములు, బిల్వార్చనను, కళ్యాణం, అష్టోత్తర పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది మోహన్‌శర్మ తెలియజేశారు. అదేవిధంగా రాత్రి 10 గంటలకు కళ్యాణం, 12 గం టలకు లింగో ద్భవ అభిషేకం స్వామి వారితో నిర్వహించును. ఈ పూ జా కార్యక్రమాలకు విచ్చేయు భక్తులు అభిషేక పూజా సా మాగ్రి తెచ్చుకోవాల్సి ందిగా వెల్దిమోహన్‌శర్మ తెలియజేశారు.

# బరితెగించిన గంజాయి స్మగ్లర్లు

(మొదటి పేజీ తరువాయి..)

అధికారులు ముందస్తు సమాచారంతో ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద మాటు వేసి ఒడిస్సా నుండి నిషేధిత గంజాయితో వస్తున్న టీఎస్08ఎఫ్ఎఫ్9639 నెంబర్ గల మారుతీ సుజూకీ షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని అదుపులోకి తీసుకుని తనిఖీలు చేయగా అందులో సుమారు రూ.36లక్షలు విలువ చేసే 180 కేజీల గంజాయిని గుర్తించారు. హైద్రాబాద్‌కు చెందిన డ్రైవర్‌ను వాహనాన్ని అదుపులోకి తీసుకుని స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్‌కు చెందిన వ్యక్తి ఒడిస్సా నుండి భద్రాచలం మీదుగా మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నట్లు కారులో 80 ప్యాకెట్లు అనగా 180 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గురువారం రోజున అనగా 16.02.2023న ద్విచక్రవాహనంపై బ్యాగులో తరలిస్తున్న సుమారు 20 కేజీలు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని స్థానిక ఎక్సైజ్ అధికారులు వెంబడించి అరెస్టుకు ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయిన సంఘటన చోటుచేసుకుంది. అయితే నిందితుడు నుండి ఏపీ20సీసీ7438 అనే నెంబర్ గల యమహా ఎఫ్‌జెడ్ ద్విచక్రవాహనంను గంజాయి తరలిస్తున్న బ్యాగును స్వాధీన పరుచుకుని ఆబ్కారీ కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. అదేవిధంగా ఇదే చెక్‌పోస్టు వద్ద ఈ నెల 12వ తేదీన సుమారు కోటి రూపాయలు విలువ చేసే 488 కేజీలు, 13వ తేదీన సుమారు రూ.27లక్షలు విలువ చేసే 132 కేజీల నిషేధిత గంజాయి పోలీసు తనిఖీలలో పట్టుబడిన సంగతి విధితమే. ఈ విధంగా భద్రాద్రి చెక్‌పోస్టు మీదుగా గంజాయి స్మగ్లర్‌లు చెలరేగిపోతూ స్మగ్లింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే స్థానిక ఎక్సైజ్ అధికారుల పనితీరుపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-ఎక్సైజ్ సిబ్బంది అలసత్వం ... స్మగర్ల పాలిట వరం**

స్థానికంగా ఉన్న భద్రాచలం ఎక్సైజ్ శాఖ అదికారులు బ్రిడ్జి సెంటర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న అదికారుల అలసత్వమే గంజాయి స్మగ్లర్‌ల పాలిట వరంగా మారిందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ చెక్‌పోస్టు వద్ద స్థాయిలో పోలీసు తనిఖీలలో బయట పడ్డ గంజాయి స్మగ్లింగ్ కేసులు అధికం. అంతేకాక పక్కా సమాచారంతో ఖమ్మం, హైద్రాబాద్ ఎక్సైజ్ శాఖల నుండి వచ్చిన ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకున్న కేసులే తప్పా స్థానిక పట్టుకున్న కేసులు నామ మాత్రమే .. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు గంజాయి మత్తుకు అలవాటు చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న గంజాయి స్మగ్లర్‌లపై కఠిన చర్యలు తీసుకోవాల్సి న స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**-స్మగ్లర్‌ల ఆధిపత్య పోరే .. అధికారులకు ముందస్తు సమాచారమా ...?**

ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న స్థానిక ఎక్సైజ్ అధికారులకు తెలియని సమాచారం రాష్ట్ర రాజధానిలో ఉన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులకు ఏ విధంగా అందుతుందనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనేక పర్యాయాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కేసులు పట్టుకుని స్థానిక అదికారులకు సమాచారం అందించిన సంఘటనలు అనేకం. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న బడా బడా వ్యాపారులు వారి యొక్క వాటాలలో తేడాలు రావడం వలన, వారి గంజాయి సరఫరాలో పోటీ తత్వం వలన ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులకు ముందస్తు సమాచారాలు అందించడం వల్లనే పకడ్బందీగా సమయం, ప్రదేశం, వాహన వివరాలు అందుతున్నాయని ఇందులో అధికారులు సాధించిన ఘనత ఏమీ లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. మరికొంతమంది అధికారులు అప్రూవల్‌గా మారిన గంజాయి స్మగ్లర్‌లను అదుపులోకి తీసుకుని వారి ద్వారా గంజాయి స్మగ్లింగ్ చేసే వ్యక్తుల యొక్క సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దాడులు నిర్వహించి స్మగ్లర్‌లను పట్టుకోవడం జరుగుతుందని అంటున్నారు.

**-ఎరగా మారుతున్న అమాయకులు**

గంజాయి రవాణాలో అమాయకులను ఎరగా వాడుకుని బడాబాబులు తెర వెనుక ఉండి వ్యాపార లావాదేవీలుగా నడిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతం నుండి ఇప్పటి వరకు గంజాయి రవాణాలో పట్టుబడిన వ్యక్తులను తెర వెనుక ఉండి నడిపిస్తున్న బడాబాబులను ఒక్కరికి కూడా పట్టుకున్న దాఖలాలు కనపడడం లేదు. అసలు గంజాయి రవాణాను కూకటి వ్రేళ్ళలో పికిలించి అదుపు చేయాలనే ఆలోచన ఉన్న అధికారులు అయితే ఈ సరఫరాను ప్రోత్స హిస్తూ అమాయకులను ఎరలుగా వాడుకుంటూ తెర వెనుక ఉండి కోట్లు సంపాదిస్తున్న కీలక వ్యక్తులను ఎందుకు పట్టుకోవడం లేదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల కాలంలో పట్టుబడిన వ్యక్తులు డ్రైవర్‌లు, మధ్యవర్తులు తప్ప కారుల యజమానులు కానీ .. లారీల యజమానులు కానీ ... లేరంటే దాని అర్థం ఏమిటి కొందరు మేధావులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అధికారులు అక్రమ గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప దాని మూలల్లోకి వెళ్లి పూర్తిగా అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదని ఆరోపనణలు వినిపిస్తున్నాయి.

**-సిబ్బంది కొరత .. అధికారుల నిర్లక్ష్యమా ..?**

భద్రాచలం ఎక్సైజ్ శాఖ చెక్‌పోస్టు వద్ద తగినంత సిబ్బందిని నియమించకపోవడం వలన కూడా గంజాయి స్మగ్లర్లను అడ్డుకోవడంలో వైఫల్యం చెందుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక ఇక్కడ విధులు నిర్వహించే ఒక్కరిద్దరూ సిబ్బందికి అవసరమైన సమయంలో స్మగ్లర్‌లను వెంబడించి పట్టుకోవడానికి కావాల్సి న వాహనం కూడా అందుబాటులో లేకపోవడం శాఖ యొక్క నిర్లక్ష్యానికి కారణమని ఆరోపిస్తున్నాయి. అతిసులభంగా ... అతి తక్కువ సమయంలో లక్షలాది రూపాయలు సంపాదించే మార్గంగా భావించి యువత, మహిళలు అనేక మంది గంజాయి సరఫరాను వృత్తిగా మార్చుకుంటున్నారు. అతి తక్కువ ఖర్చుతో ఒకటింతకు .. పదింతలు లాభ సాటిగా ఉన్న వ్యాపారాన్ని ఎంచుకుని దొరికితే దొంగ .. దొరకకపోతే దొర అన్న చందంగా ప్రవర్తిస్తున్నారు. ఇట్టి నిషేధిత గంజాయి వలన స్కూల్ పిల్లల నుండి యువత వరకు మత్తులో పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటుంటే .. కఠిన చర్యలు తీసుకోని అరికట్టాల్సి న ప్రభుత్వం, ప్రభుత్వ అదికారులు చోద్యం చూస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇంతటి అక్రమ నిషేధిత గంజాయి రవాణా కేంద్రంగా మారిన భద్రాచలం ఎక్సైజ్ శాఖ చెక్‌పోస్టు వద్ద అధికారుల పనితీరుపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సిబ్బంది కొరత వలన లేక నిర్లక్ష్యమా అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ చెక్‌పోస్టుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి గంజాయి అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అధికారుల దోబూచులాట...

ఇక్కడ గుడిసెలు వేసుకొమ్మని చెప్పింది అంటూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేయడంతో పాటు వెంటనే ప్రొక్లైన్‌లతో గుడిసెలను కూల గొట్టిస్తారు. అసలు నిరుపేదలను బెదిరించడానికి, వారిని నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేయడానికి అత్యుత్సా హం చూపించే అధికారులు ఇంత పెద్ద మొత్తంలో కబ్జా జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదేదో మారుమూల ప్రాంతంలో కూడా కాదు మున్సిపాలిటీ పరిధిలో ఉంది. అక్కడ గతంలో ఒక చెరువు ఉండేది... ఇప్పుడు అది కూడా కనపడటం లేదు. దాన్ని మొత్తం పూడ్చేసి దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ భూమి మీ పరి ధిలో ఉందా అని రెవెన్యూ వారిని అడిగితే మాకేమీ సంబంధం లేదు... మే మెందుకు చూస్తాం... అంటున్నారు. ఇక మీరేమైనా యాక్షన్ తీసుకుంటారా సారూ అని మున్సిపాలిటీ వారిని అడిగితే ప్రభుత్వ భూమిని కాపాడాల్సి న బాధ్యత మాపైన లేదని ఖరాఖండిగానే చెప్తున్నారు. మీరేం మాట్లాడటం లేదేంటని ఇరిగేషన్ వారిని అడిగితే అసలు జిల్లాలో ఎక్కడెక్కడ చెరువులు ఉన్నాయో, వాటి ఆయకట్టు, అసలు వాటి హద్దులు ఎక్కడున్నాయో మాకు తెలియదు... మాకేమీ సంబంధం లేదంటూ తప్పించుకోవడాన్ని చూస్తే అసలు అధికారులే ప్రభుత్వ భూములు కబ్జాకు గురికావడానికి పరోక్షంగా కారణమవుతున్నారేమోనని ప్రజలు చెప్పకనే చెప్తున్నారు.

**ఆ భూమితో సంబంధం లేదంటూ తప్పించుకుంటున్న వైనం...**

మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు ప్రగతినగర్‌లో ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఇప్పుడు కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్లిపోయింది. దర్జాగా కబ్జాలు చేసుకొని ఎంచక్కా చిన్న చిన్న రూములు ఏర్పాటు చేసుకొని వాటికి ఇంటి పన్నులు, విద్యుత్ మీటర్లు కూడా ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రభుత్వ స్థలంలో రూములు ఏర్పాటు చేసుకున్న వారికి మున్సిపాలిటీ అధికారులు ఎలా ఇంటి నంబర్లు ఇచ్చారు... అసలు విద్యుత్‌శాఖ వారు ఎలా మీటర్లు ఇస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటి పన్నుల కోసం ఎలాంటి విచారణ చేయకుండానే నంబర్లు కేటాయించి ఉంటారా.. లేదా విచారణకు వచ్చిన అధికారులకు ముడుపులు ఇవ్వడంతో వారు ఏదో తూతూ మంత్రంగా విచారణ చేసి నంబర్లు కేటాయించి ఉంటారేమోనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మూడు శాఖల అధికారులను వివరణ కోరగా ఎవరూ సానుకూల స్పందన ఇవ్వకపోవడం శోచనీయం. అసలు మాకంటే మాకు సంబంధం లేదంటూ చెప్తున్న తీరును చూస్తే వీరు ప్రభుత్వ కొలువులు ఎందుకు చేస్తున్నారు... అసలు ప్రభుత్వ ఆస్తులను కాపాడని వారు ప్రభుత్వ కొలువుల్లో ఎందుకు ఉంటున్నారంటూ ప్రజలు చెప్తున్నారు.

**– కబ్జాలకు పరోక్ష కారణం అధికారులేనా.?**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మునర్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులోని సుమారు 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ప్రగతినగర్ సర్వే నంబర్ 142లో ఎకరం 2 గుంటల ప్రభుత్వభూమిని కొందరు కబ్జా చేసి ఆ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు పేర్కొన్నారు. ఈ విషయంపై కొన్ని నెలల క్రితం ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదుకు చేయగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయా. లేదా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పలుమార్లు ఉన్నతాధికారులు ఆర్డీవో, కలెక్టర్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు అందరికీ రాత పూర్వకంగా ఇచ్చినా నేటికీ దానిపై స్పందన లేదని, మున్సిపల్ అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ బోర్డింగ్‌లు ఏర్పాటు చేసినా బోర్డింగ్ తొలగించిన వారిపై ఎందుకు చర్యలు చేపట్టడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. ఆర్డీవో ఆదేశించినా మున్సిపల్ అధికారులు విచారణకు వెళ్లకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**– ఎవరి పరిధిలో ఉన్న భూములను వారే కాపాడుకోవాలి : ఆర్డీవో కనకం స్వర్ణలత, కొత్తగూడెం**

మున్సిపాలిటీలో వాళ్లు చూసుకోవాలి. ఆర్డీవోకు ఏం సంబంధం. ల్యాండ్ కూడా వారి పరిధిలోనే ఉంది కదా. టీపీవో, మున్సిపల్ కమిషనర్ అసలు ఫోనే తీయడం లేదు. కలెక్టరేట్‌లో ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల్లో మేం మునిగి ఉన్నాం. మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నాడు మాకు అర్థం కావడం లేదు. ల్యాండ్ ప్రొటెక్షన్ మొత్తం మున్సిపాలిటీ వాళ్లే చూసుకోవాలి కదా. ల్యాండ్ అంటే రెవెన్యూ వాళ్లు ఒక్కళ్లే కాదు ఇరిగేషన్ వారు, మున్సిపల్ వారు కూడా చూసుకోవాలి. మాకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పనులే సరిపోవడం లేదు. పాల్వంచలో కూడా ఇదే తంతు ఉంది. పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కూడా ఏం చేయడం లేదు. మీటింగ్‌లు పెట్టడానికి కూడా సమయం దొరకడం లేదు. ఇల్లెందులో ప్రశాంతంగానే ఉంది. కొత్తగూడెం, పాల్వంచలోనే ఇలా చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారులకు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదు. ఇరిగేషన్ వారికి సంబంధించినవే ఎక్కువగా కబ్జాల్లో ఉన్నాయి. ఎవరింటి వాకిలి వారే కాపాడుకోవాలి. ఇరిగేషన్ వారు ఎక్కడో ఉండి విధులు నిర్వహిస్తే ఎలా. కేవలం రెవె న్యూ వారే చూసుకోవాలా. తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ వారితో మీటింగ్ పెట్టి వారికి తీవ్ర స్థాయిలో సూచనలు చేస్తాం. రెవెన్యూ వారు ఇరిగేషన్, మున్సిపాలిటీ వారికి బానిసలని అనుకుంటున్నారా ఏం టి. ఇరిగేషన్ వారి పరిధిలో రెవెన్యూ వారు ఎలా ప్రొ టెక్షన్ చేస్తారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా కూడా కేవ లం రెవెన్యూ వారే చూడాలంటే ఎలా. అసలు అధి కారు లుఎవరూ తమ బాధ్యతలు తీసుకోవడం లేదు. పట్టా ల్యాండ్‌లకు బాధ్యత వహిస్తాం కానీ మున్సిపాలిటీ పరి ధిలో ఉన్న వాటిని ఎవరు చూసుకోవాలో తెలియడం లేదా. అలాంటప్పుడు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు ఎం దుకు. వారిని తొలగించి తహసీల్దార్లకే ఇవ్వండి. మేం చూసుకుంటాం. ప్రభుత్వ భూములను కాపాడుకుంటాం. వారికి అధికార పరిధి లేదా. ఒక్క మున్సిపాలిటీల్లో ఉన్న భూమినే కాపాడుకోకపోతే ఆర్డీవో కింద 15 మం డలాలు ఉన్నాయి అన్నింటిని నేను చూసుకోవాలి. కమి షనర్ ఏం చేస్తున్నారు. అసలు కమిషనర్‌కు బాధ్యత లేదా.

**– గవర్నమెంట్ ల్యాండ్‌ను ఎవరు ప్రొటెక్షన్ చేయాలి : కమిషనర్ రఘు, కొత్తగూడెం మున్సిపాలిటీ**

ప్రభుత్వ ఎక్కడ ఉన్నా కానీ వాటిని రక్షించే బాధ్యత ఎవరిపై ఉంటుంది. నేను కొత్తగా బాధ్యతలు చేపట్టాను. ఇంకా సమగ్రంగా తెలుసుకోలేదు. ఇప్పటికే ఈ విషయంపై అధికారులకు చెప్పాను. విచారణ చేయించి ప్రభుత్వ భూమిని కాపాడుకుంటాం. రెవెన్యూ వారు కూడా చొరవ చూపాలి.

**– చైర్‌పర్సన్ వెనుకండి నడిపిస్తున్నారు : లక్ష్మణ్ అగర్వాల్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు**

అసలు ప్రగతినగర్‌లోని ప్రభుత్వ భూమి కబ్జా వెనుక మున్సిపల్ చైర్‌పర్సన్ హస్తం ఉంది. ఆమె వెనకుండి ఇదంతా చేయిస్తున్నారు. దీనిపై కలెక్టర్ గారికి కూడా చెప్పాం. అందరూ కలిసి ఈ కబ్జాలకు పాల్పడుతున్నారు. కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్ ఇలా ఎవరికి చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం పాలన చేస్తుందా లేదా ప్రజలే పరిపాలించుకుంటారా. అధికారులకు సంబంధం లేదు. ఆ స్థలాన్ని కాపాడేందుకు ధర్నాలు చేస్తాం. ప్రభుత్వం తమ చేతిలోనే ఉంది కదా అని ఇష్టారాజ్యంగా జనాలకు డబ్బులిచ్చి కబ్జా చేయిస్తారా. అధికార దుర్వినియోగానికి పాల్పడుతారా. సొంత జాగాల్లో ఇల్లు కట్టుకున్న వారికే పట్టాలు ఇవ్వడం లేదు, కబ్జాకోరులకు ఎలా అనుమతులు ఇస్తున్నారు. అధికారం, పలుకుబడి ఉందని ఏం చేసినా చెల్లుతుందిలే అనుకుంటే ఊరుకోం. బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల రక్షణ కోసం ధర్నాలు చేస్తాం.

# అనుమానంతో భార్యను కొట్టిన భర్త

### చికిత్స పొందుతూ భార్య మృతి

*మధిర, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :*

సంసారిక జీవితంలో భార్యపై అనుమానం పెంచుకున్న భర్త భార్యను విచక్షణరహితంగా కొట్టడంతో ఆమె చికిత్స పొదుతూ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. ఈ సంఘటనకు సంబందించి మధిర సీఐ వడ్డేపల్లి మురళి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... సూర్యపేట జిల్లా మోతే మండలం చంద్రపట్ల గ్రామానికి చెందిన ఒర్సు నాగరాజు కోర్సు కవితలకు 15ఏళ్ళక్రితం వివాహం అయింది. వీరికి ముగ్గురు సంతానం వీరి పిల్లలలో చిన్నవాడైన 7ఏళ్ళ వయస్సు కలిగిన బాబుతో మధిర పట్టణ గెలు కుమారి ప్రాంతంలో జిలుగుమాడు ప్రాంతంలో నిర్వహిస్తున్న కేబుల్ పనులలో వీరు 15రోజులుగా పనిచేస్తున్నారు. కాగా భార్యపై ఎప్పటినుండో అనుమానంతో ఉన్న నాగరాజు తరచు ఆమెను కొట్టేవాడు ఈ క్రమంలో ఈ నెల 9న రాత్రి భార్యను తనకు అందుబాటులో ఉన్న కేబుల్ పైపుతో విచక్షణ రహితంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలు ఫోన్ ద్వారా తన కుటుంబ సభ్యులకు తన పరిస్థితిని వివరించి తక్షణమే రావాలని కోరింది. కాగా భార్యను కొట్టిన నాగరాజు ఆమెను అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. కూతురు ఇచ్చిన సమాచారంతో మధిరకు చేరకున్న తల్లిదండ్రులు తెల్దారుపల్లి గ్రామానికి చెందిన దేరంగుల వీరయ్య తీవ్రంగా గాయపడి ఉన్న కవితను స్ధానిక ఆస్పత్రికి తీసుకువెళ్ళి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని సురక్ష ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కవిత గురువారం మధ్యాహ్నం మృతి చెందింది. కేవలం భార్యపై అనుమానంతో నాగరాజు కొట్టడం వల్లనే తన కూతురు తీవ్రంగా గాయపడి మృతి చెందిందని మృతురాలు తండ్రి వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళి తెలిపారు. మృతదేహానికి శివపంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. మృతురాలు భర్త నాగరాజు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

# అక్రమ ఇసుక మాఫీయాకు అడ్డుకట్ట వేసే అధికారులు లేరా...?

*- మండల కేంద్రంలోకి విచ్చలవిడిగా అక్రమ ఇసుక- ఒక కూపన్ మీద 2,3 ట్రిప్పులు- నెంబర్ ప్లేట్లు లేకుండా తోలకాలు...*

*బోనకల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

ఇసుక ధరకు రెక్కలు రావడంతో సామాన్యుడికి అందని ద్రాక్ష లాగా మారిపోయింది. ఇది ఇలా ఉండగా ఇదే ఇసుక దళారులకు మాత్రం కాసుల కురిపించే అక్షయపాత్రలాగా మరింది. దానిని క్యాచ్ చేసుకుని అక్రమార్జనకు అలవాటు పడ్డ దళారులు సంపాదనే ధ్యేయంగా అధికారులతో కుమ్మకై యధేశ్చగా పగలు, రిత్రి లేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడుతున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండిపడడమే కాకుండా సామాన్యుడు అధిక ధరలకు కొనలేని దుస్ధితి నెలకొంటుంది. దళారులు సిండికేట్‌గా మారి



ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండలంలోని ప్రజలు వాపోతున్నారు. మరి కొంత మంది అభివృద్ధి పథకాల పేరుతో ఇసుకను అక్రమంగా బయట ప్రాంతాలకు తరలిస్తున్నారని వాదన లేకపోలేదు. వాస్తవానికి ప్రభుత్వ పనులకు అధికారులు జారీ చేరసిన కూపన్‌తో నిర్ణీత సమయంలో ఒక ట్రిప్పు ఇసుకను మాత్రమే తోలాల్సి ఉందని, కానీ వారు



నిబంఅధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా తోలుతూ ఉన్నా సంబందిత అదికారులు ఏ మాత్రం చలనం లేకుండా ఉండడంతో ఆంతర్యం ఏమై ఉంటుందని మండల కేంద్రంలో తీవ్ర చర్చనీయాంశంమైంది. అక్రమ ఇసుక మాఫీయా పై అధికారులు ఏ విధమైనటువంటి చర్యలు తీసుకుంటారో....? వేచి చూడాల్సిందే.

# ఎండిపోతున్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన నందిని

**-నీటి ఎద్దడిపై రైతులతో కలిసి సాగర్ కాల్వల సందర్శన - సమస్యను ఎమ్మెల్యే భట్టి దృష్టికి తీసుకుతానని హామీ**

*బోనకల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని నారాయణపురం, ఆళ్ళపాడు మైనర్ల రైతులు అత్యధిక విస్తీర్ణంలో మొక్కజొన్నను సాగు చేశారు. ఒ వైపు మిరప పంట దెబ్బతిని పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన రైతులు ఎంతో కొంత ప్రయాసపడి గంపెడు ఆశలతో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు మాత్రం నీటి ఎద్దడితో సతమౌతున్నారు. పంటలను కాపాడుకునే పరిస్ధితి లేక నిరాశా, నిస్పృహలతో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. సాగర్ నీటి విడుదల సాఫిగా జరుగుతుంనది భావించి మండల పరిధిలో పోయినాసారి కంటే రెండింతలు విస్తీర్ణంలో మొక్కజొన్న సాగు చేశారు. ఆళ్ళపాడు, నారాయణపురం, మైనర్ల కింద పంటలు వేసిన రైతులు నీటి తడులు సక్రమంగా అందక ఎండిపోతున్న మొక్కజొన్న



పంటలను శుక్రవారం మధిర శాసన సభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క, అమ్మ పౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆళ్ళపాడుగ్రామ రైతులకు కలిసి పంటలను సాగర కాల్వలను పరిశీలించారు. ఆళ్ళపాడు, నారాయణపురం మైనర్ల పరిధిలో 1367క్యూసెక్కుల నీటిని వదలాల్సి ఉండగా కేవలం 700ల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో సరిపడా నీళ్ళు రాక పంటలు ఎండిపోతున్నాయన్న నందినీ విక్రమార్క ఆళ్ళపాడు సాగర్ కాల్వ వద్ద రాప్ లేకుండా ఉండడంతో నీరు క్రింద కాల్వలకు వెళ్ళే పరిస్ధితి లేదనీ, అధికారలు వాటిని కూడా నిర్మించి చివరి దశలో ఉన్న పంటకు సరిపడా నీళ్ళు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇదే విషయాన్ని శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,వ కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరారవు, గోవిందపురం ఏ గ్రామ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, ఆళ్ళపాడు గ్రామశాఖ అధ్యక్షుడు బుంగ రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, మండల యువజన నాచయకులు బద్రు, గ్రామంలోని రైతులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

*కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ మండల కమిటీ, కామేపల్లి గ్రామ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్ధానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లను మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఎంపీపీ బానోతు సునీత రామదాసు నాయక్, జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజునాయక్ పంపిణీ చేశారు.కేసీఆర్ హాయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చాటి చెప్పారు.ఆనందోత్సవంతో కేక్ కట్



చేసి స్వీట్లు కూడా పంపిణీ చేశారు. కేసీఆర్ పుట్టి నరోజు వేడుకల్లో ఎంపీ టీసీ గుగు ల ్ త గ్రబునాయక్, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, జిల్లా, మండల నాయకులు వడియాల కృష్ణారెడ్డి, మూడు కృష్ణప్రసాద్ నాయక్, నునావత్ సూర్య,ఎంఎస్ఎస్, బత్తుల వెంకటస్వామి, పుచ్చకాయల బాబు, దేవుండ్ల కృష్ణయ్య, ఏపూరి పాపారావు, కాట్రాల రాంబాబు, బన్సీ, రాయలచిన్న వెంకటేశ్వర్లు, బానోత్ రాందాస్ నాయక్, గండమాల చందర్‌రావు, లాలు,యన్నమాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### డీజే పర్మిషన్ తప్పనిసరి...

**ఉత్సవాలలో రాజకీయ గొడవలకు తెస్తే ఉపేక్షించేది లేదు.**

*చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*



3రోజుల పాటు జరిగే మహాశివ రాత్రి ఉత్సవాలలో నిబందనలో అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై పొదిలా వెంకన్న హెచ్చరించారు. శివరాత్రి మహోత్సవాలను సందర్భంగా పలు గ్రామాల్లో శివాలయ ఆలయ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలు జరుపుకునేందుకు డీజే సౌండ్ సిస్టం మైక్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా శివరాత్రి ఉత్సవాల్లో రాజకీయ గొడవలు చేస్తే ఎట్టి పరిస్దితుల్లో ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా శివరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ఆయన కోరారు. ఇటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతి నిధులు సహకరించాలన్నారు.

## ఉన్నత పాఠశాలలను పరిశీలించిన డిఇఓ



*వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:*

వైరా మండలంలోని పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలడుగు, రెబ్బవరం, గన్నవరం, గరికపాడు, వైరా బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు. గరికపాడు ఉన్నత పాఠశాలలో డిఈవో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 9వ తరగతి, పదో తరగతి విద్యార్ధిని, విద్యార్ధులను ఉద్దేశించి తరగతి గదిలో వారి యొక్క విద్యా నైపుణ్యాలను పరిశీలించారు. తదనంతరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో సమావేశం ఏరానపటు చేసి సమావేశంలో రాబోయే టటు వంటి పదో తరగతి పరీక్షలకు విద్యార్ధిని, వవిద్యార్ధులను ఏ విధంగా సన్నద్ధం చేయాలో పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,సిబ్బంది పాల్గొన్నారు.

### గన్నవరం పాఠశాలలో తనిఖీ

జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ జెడ్పిహెచ్ఎస్ గన్నవరం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ అంశాల్లో విద్యార్ధుల ప్రగతిని పరిశీలించి తగు సూచనలను ఇచ్చారని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంట మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడికి చేయూత

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*



ఎర్రుపాలెం గ్రామానికి చెందిన నందిగం బాబురావు గత కొంతకాలంగా అనారోగ్య కారణాల వల్ల బాధపడటం వల్ల తోటి విద్యార్ధులైన 1991-92వ బ్యాచ్‌కు చెందిన తోటి క్లాస్‌మెంట్స్ సుమారు రూ. 22వేలు విలువగల ఆక్సిజన్ సామాగ్రిని, తను ఖర్చుల నిమిత్తంరూ. 2,500లు వితరణ చేసి మానవత్వం చాటుకున్న తోటి విద్యార్ధులు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలిచారు. ఆక్సిజన్ సంబందించిన కిట్టును అందించిన వారిలో నందిగం వెంకట్‌నంద్రు వెంకటేశ్వరరావు, కలపాల ఏసురత్నం, కూరెళ్ళ మురళి లింగమూర్తి, హన్మంతరావు, జి నర్సింహారావు, కందుకూరి మోహన్‌బాబు, పులి నాగేశ్వరరావు, మెడసాని తిరుమల, వెంకట, సురేష్, ఆర్ శ్రీను, గోపాలకృష్ణ తదితరులు పాల్గొని తనకు కావాల్సిన ఆక్సిజన్ కిట్‌ను అందజేశారు




## తేగడలోని మహా మండపాన్ని ప్రారంభించిన దాతలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని తేగడలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయ మహామండపాన్ని చర్లకు చెందిన రిటైర్డ్ లైబ్రేరియన్ శివ్వారపు వీరభోగాచారి, ఆయన కుమారుడు నరేష్‌కుమార్, లావణ్య దంపతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ మహా మండప నిర్మాణానికి అవసరమైన రూ.15 లక్షల విరాళాన్ని వీరభోగాచారి, ఈశ్వరమ్మ దంపతులు నరేష్‌కుమార్, లావణ్య దంపతులు విరాళంగా అందజేశారు. ఆలయ అర్చకులు ఎల్లమందల శ్రావణ్‌కుమార్, భానుప్రకాష్ నేతృత్వంలో ఈ సందర్భంగా విశేష పూజలు జరిగాయి. మహా మండప దాతలు మొదట ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చక స్వాములు ఆశీర్వచనాలు అందజేశారు.

## బిజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఘోష

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గౌరవరం గ్రామంలో శుక్రవారం ప్రజాఘోష బిజేపీ భరోసా కార్యక్రమాన్ని శక్తి కేంద్రం ఇంచార్జ్ అపకా శ్రీనివాస్ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంపీపీ చెరుకూరి సతీష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పోడు భూములపై ఆదివాసీలకు హక్కు లేదనడం దుర్మార్గమని అన్నారు .ఆదివాసీలు అడవులలో పుట్టి, అడవులలో పెరిగి ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయం పోడు వ్యవసాయం, అట్టి సాంప్రదాయాలకు కేసీఆర్ అడ్డుపడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు పెన్షన్‌లు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం దేశ వ్యాప్తంగా ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి త్రినాధరావు, మండల ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, తెల్లం చలపతి, కాక రాంబాబు, గొంది లక్ష్మణ్‌రావు, మడకం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ పుట్టిన రోజు వేడుకలను దుమ్ముగూడెం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అద్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి, కేక్‌ను కట్‌ను చేసి స్వీట్‌లను పంచిపెట్టారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు, పండ్లు, బ్రెడ్‌లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, కణితి రాముడు, ఎం.డీ.పాషా, తునికి కామేష్, మడకం రామారావు, తెల్లం భీమరాజు, కెల్లా శేఖర్, లంకా శివ, కణితి లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**-రైతు బంధు సమితి ఆధ్వర్యంలో**



దుమ్ముగూడెం మండల రైతు బంధు సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను గంగోలు రైతువేదిక వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టారు. రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు మాట్లాడుతూ .. కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. ఆ పార్టీ నాయకులు పూజారి సూర్యచంద్రరావు, కొత్తూరి సీతారామారావు, సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, మడకం చంద్రశేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావ ప్రాంతంలో ప్రజా అవగాహన కార్యక్రమం

## -ఆదివాసీలకు క్రీడా వస్తువులు, ఆహార పదార్థాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల సరిహద్దున ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామమైన దబ్బమార్క గ్రామంలో 208కార్ప్స్ కోబ్రా 2012 కార్ప్స్ కుఆర్, సిఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కుంటా రేంజ్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు సునీత్‌కుమార్‌రాయ్, 2008 కోబ్రా కమాండెంట్ జితేంద్రకుమార్ ఓజా, 2012 కార్ప్స్ సీఆర్‌పీఎఫ్ కమాండెంట్ దీపక్‌కుమార్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో ఛత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలోని దబ్బమార్క గ్రామంలో ఆదివాసీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివాసీలకు దుస్తులు, క్రీడావస్తువులు, ఆహార పదార్థాలు,



విద్యకు సంబంధించిన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిభిరం నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని, ప్రజాస్రవంతిలో ఆదివాసీలు కలిసి పనిచేసి, దేశ అబివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. బూటకపు నక్సలెట్ భావజాలాన్ని వీడి ప్రధాన స్రవంతి మార్గాన్ని అవలంభించి దేశ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు తెలిపారు. కమాండెంట్ ప్రమోద్‌చౌదరి, కుమార్ అలోక్, హిమాన్సుబడోలా, గౌరవమండల్ గిరిషాశంకర్‌సావ్, భవేశ్‌షిండే, దబ్బమార్క గ్రామపటేల్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలను స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ మండల అధ్యక్షులు అరికెల్ల తిరుపతిరావు అధ్యక్షతన జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బోధ బోయిన బుచ్చయ్య హాజరయ్యి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రజల తరపున భద్రాచలం ప్రజల తరపున కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆ శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులతో ఎల్లప్పుడూ ఆయురోగ్యాలతో ఉండి ప్రజలను ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం పార్టీ ఆఫీసులో సెక్రటరియేట్ నూతన భవనమునకు డా.బి.ఆర్. అంబేద్కర్ నామకరణం చేసినందుకు పాలాభిషేకం చేస్తూ పార్టీ కార్యాలయం ఆవరణ నందు మొక్క నాటి ఏరియా ఆసుపత్రి నందు 250 మంది రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చింతాటి చిట్టిబాబు, అధికార ప్రతినిధి బల్లా రాంబాబు, మాజీ మండల



అధ్యక్షులు యశోద నగేష్, సీనియర్ నాయకులు తిప్పన సిద్ధులు, కోటగిరి ప్రమోద్ కుమార్, తాళ్ల రవికుమార్, చాట్ల రవికుమార్, గూడపాటి శ్రీనివాస్, హరిచంద్ర నాయక్, కొండిముక్కల సాయిబాబు, యూత్ డివిజన్ అధ్యక్షులు మల్లెల లోకేష్, గ్రంధాలయం చైర్మన్ మామిడి పుల్లారావు, మాజీ సర్పంచ్ భూక్యా శ్వేత, మాజీ ఎంపీటీసీ మానే కమల, సీనియర్ నాయకులు ఈర్ప భారతి, సాయి, అనురాధ, సత్యవేణి, ఎస్‌కే.బిబి సలోమి, లక్ష్మి, పద్మప్రియ, నాగమణి, బీసీ సెల్ అధ్యక్షులు చింతాడి రామకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంబతికర్ర కృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, మైనార్టీ నాయకులు మస్తాన్,1వ వార్డు అధ్యక్షులు రాంబాబు, 11వ వార్డు అధ్యక్షుడు ఓగ్గు రమణా, 9వ వార్డు అధ్యక్షులు ప్రసాద్‌రాజు, యూత్ నాయకులు క్రాంతికుమార్, విద్యార్ధి డివిజన్ నాయకులు తరుణ్‌కుమార్, బషీర్, కాపుల శ్రీనివాస్, వి.బి.చారి, డాక్టర్ శ్రీనివాసరావు, నాని, కుసుమ, రమాదేవి, రమణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణానికి ముస్తాబైన మధిర మృత్యుంజయ స్వామి

### నేటి నుండి తిరునాళ్ళు

### అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

*మధిర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

కాశీ పవిత్రత కలిగి మహిమాన్విత శోభితతో ప్రత్యేక పూజలు అందుకుంటున్న మధిర మృత్యుంజయ స్వామి నేడు శివరాత్రి సందర్భంగా జరగనున్న కళ్యాణానికి ముస్తాబైయ్యాడు. ఇటీవల దాతల సహకారంతో ఆలయాన్ని పునర్ నిర్మాణంతో పాటు శ్వజస్తంభ ప్రతిష్ట నవగ్రహ వినాయక పంచముఖ



ఆంజనేయ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాలను నిర్మించి వైభవోపేతంగా ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో శనివారం జరగనున్న శివరాత్రి వేడుకలు స్వామి వారి కళ్యాణానికి సంబందించి శుక్రవారం ఆంకురార్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా స్మావి వారిని అమ్మవారిని పెళ్ళికూతురు కుమారునిగా చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అంకురార్పణ ధ్వజరోహణ హోమ కార్యక్రమాలతో శివరాత్రి వేడుకల ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభించారు. శుక్రవారం అర్ధరాత్రి తెల్లవారతే శనివారం 1గంటలకు లింగోద్భంవ సమయంలో స్వామి వారికి మహా రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి ధర్శనాన్ని కల్పించుకున్నారు. శనివారం రాత్రి 12గంటలకు శ్రీ



మృత్యేంజస్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈ మహాశివరాత్రి నాడు శనివారం కావడం మాస శివరాత్రి శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి కావడంతో ఈ రోజుకు ప్రత్యేకత కలిగి ఉన్నదని వేద పండితుల మాట ఈ మేరకు భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని ఆలయ ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లను క్యూలైన్లను నిర్మించినట్లు ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకటసత్యనారాయణ శర్మ తెలిపారు. ఈ నెల 17 శుక్రవారం నుండి ప్రారంభ కానున్న శివరాత్రి ఉత్సవాలు ఈ నెల 21 మంగళవారం వరకు కొనసాగనున్నాయి. అలాగే 5రోజుల పాటు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంఒటల వరకు ప్రతిరోజు ప్రత్యేక అభిషేకాలు, కుంకుమ పూజలు జరపనున్నట్లు వారు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం ఆలయ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### - నేటి నుండి జాతర

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మధిర మృత్యుంజయ స్వామి ఆలయం ప్రాంతంలో ఈ నెల 18నుంచి 22 వరకు 5రోజుల పాటు తిరునాళ్ళు నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఆలయ పరిసరాల్లో తరునాళ్ళు ఏర్పాటు చేశారు. మధిర మృత్యుంజయ స్వామి ప్రాశాస్త్యం నేపథ్యంలో మధిర సబ్ డివిజన్‌తో



పాటు వీరులపాడు, నందిగామ, గంపలగూడెం, తదితర ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రజలు భక్తులు వేలాదిగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మధిర పోలీస్ సర్కిల్ ఇన్సిపెక్టర్ వడ్డేపల్లి మురళి నేతృత్వంలో సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల అధికారులు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తును పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేశారు. అలాగే పట్టణంలో ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలుజాతర ప్రాంతంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు అనుసందానం చేసి ప్రత్యేక పర్యవేక్షణ చేయనున్నారు. ఆలయ ప్రాంతంలో పారిశుద్ధ్య, త్రాగునీటి సరఫరాకి సంబందించి మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్‌ల ఆధ్వర్యంలో కమిషనర్ రమాదేవి నేతృత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి...

*మధిర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా॥ మాలతి గురువారం కోరారు. మధిర పట్టణంలోని బంజారా కాలనీలోఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కంటి వెలుగు ప్రోగ్రాంకు వస్తున్న కొంత మంది వయో వృద్దులను కంటి వెలుగు సేవలు యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన కొంత మంది వృద్దులకు వారి చూపు పరీక్షల నివేధికను బట్టి దగ్గర చూపు దూరపు చూపు కంటి అద్దాలను డా॥ మాలతీ కంటి వెలుగు డా॥ బృందంచే అందించారు. ప్రభుత్వం వైద్య అధికారులు, పారా మెడికల్ సిబ్బందితో మాట్లాడుతూ. ప్రతి ఒక్క వైద్య సిబ్బంది అన్ని సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర సివిల్ హాస్పిటల్ వైద్యులు డా॥ అనిల్‌కుమార్, డా॥ వెంకటేష్, తెలంగాణ కంటి వెలుగు మధిర 2



సెంటర్ డా॥ ప్రశాంత్, పీహెచ్‌సీ దెందుకూరు వైద్యులు డా॥ పృథ్వి కంటి వెలుగు సూపర్‌వైజర్ మోక్షరాణి, సీనియర్ డేలా ఎంట్రీ ఆపరేటర్ వి కిరణ్‌కుమార్, సీనియర్ పీపీ యూనిట్ ఎఎన్ఎంలు తోట పద్మావతి, పంతంగి సంధ్య, డీఈవో వేణు, ఆప్తాలమిస్టు తిరుమలరావు, ఆశా కార్యకర్తలు కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మత్తులు

*మధిర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

మధిర మున్సిపాలీటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామ సమీపంలో ఉన్న మధిర సబ్ రిజిస్టార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతల తేలి ప్రమాదకరంగా ఉండడంతో స్పందించిన మదిర సబ్ రిజిష్ట్రర్ శీలం రామకిషోర్‌రెడ్డి రోడ్డు



మరమ్మత్తులు చేయించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రంమలో బాగంగా ప్రోక్లైన్‌తో రోడ్డుకిరువైపులా ఉన్న చెట్లను తొలగించి గుంతలను పూడ్చి వేయించారు. అదే విధంగా పెద్దపెద్ద గుంతలలో మట్టి తోలించారు. కార్యాలయానికి పక్కన ఉన్న డొంక రోడ్డుకు కూడా మరమ్మత్తులు చేయించారు. దీంతో కక్షిదారులతోపాటు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్పందించిన సబ్ రిజిష్ట్రర్‌ను పలువురు అభినందించారు.

# విద్యార్ధులు ప్రణాణళికతో పరీక్షలు రాయాలి

*చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

విద్యార్థులు ప్రణాళజకతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సాధించుకోవచ్చని ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేషణలో స్పీకర్ ఎండి నవాబు పాషా తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ చిన్న మండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న విద్యార్ధులకు శ్రీ బాలాజీ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్స్ ఖమ్మం వారి సహకారంతో మోటీవేషన్ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవాబ్‌పాషా మాట్లాడుతూ.... పరీక్షలు దగ్గర



పడుతున్న సమయంలో విద్యార్ధులు ఇష్టంతో కష్టపడి చదువుకోవాలన్నారు.

ఈ సందర్భంలో విద్యార్ధులకు అవసరమైన స్టడీ స్కిలన్స, మెమొరీ టీక్నిక్స్, గోల్ సెట్టింగ్స్, టైం మేనేజ్మెంట్ పలు అంశాలపై బోధించి విద్యార్ధులు మంచి మార్కులు ఏలా సాధించుకోవాలో పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్ధులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు డి శోభారాణి, దర్మరాజు, పాఠశాల సిబ్బంది విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ స్కూల్ బస్సు సీజ్

*మధిర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*



అనుమతి లేకుండా మధిరలో తిరుగుతున్న పట్టణానికి చెందిన నారాయణ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాల స్కూల్ బస్సులను రవాణా శాఖ గురువారం సీజ్ చేసింది. వైరా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించిన క్రమంలో ఎటువంటి అనుమతులు లేకుండా విద్యార్ధులను తీసుకువెలుతున్న నారాయణ స్కూల్ బస్సును ఆదీనంలోఇక తీసుకొని మధిర డిపోకి తరలించారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన మల్లు నందిని



*మధిర, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న 2జిల్లాల (ఖమ్మం, కృష్ణ) స్థాయి కబడ్డీ పోటీలను గురువారం అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని విక్రమార్క గురువారం ప్రారంభించారు. సాంప్రదాయాలకు అద్ధం పట్టే విధంగా క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రిడా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెష్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, గ్రామ కమిటీ నాయకులు క్రీడల నిర్వాహకులు క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



*చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :*

విద్యార్ధులు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖాధికారి శ్యామసను సూచించారు. శుక్రవారం రామకృష్ణాపురం సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. విద్యార్ధులు ప్రాథమిక స్థాయిలోనే సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని విద్యను అభ్యసించాలన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉండాలంటే ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో చదివిన ఎంతో మంది విద్యార్ధులు శాస్త్రవేత్తలుగా ఉన్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు సైతం విద్యారుధ్రలకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందేల విద్యాబోదన పేర్కొన్నారు. అంతకు ముందు సెయిట్ థెరిస్సా విద్యార్ధులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టును పరిశీలించిన ఆయన విద్యార్ధుళు ప్రసంసించారు. విద్యార్ధులు తయారుచేసిన ప్రాజెక్టులు ఉపాధ్యాయుల పనితీరుకు అద్దం పడుతుందని ప్రశంసించారు. ఎంఈవో సాంసంగ్‌సన్‌కు సెయింట్ థెరిసా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల పరిధిలోని పందిళ్ళపల్లి రామకృష్ణాపురం చింతకాని సెయింట్ హాన్స్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్ధులు ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ స్టీపెన్ ప్రిన్సిపాల్, బ్రదర్ సంతోష్, దిలీప్, నాగేశ్వరరావు, రజిని , శ్రావణి, అనిల్, పవన్, ఏసుబాబు, విద్యార్ధులు పాల్గొన్నారు.




## ప్రజల గొంతెండుతున్నా స్పందించరా?

**- మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా**

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



ప్రజల గొంతెడుతున్నా అధికారులు స్పందించరా.. నీటి సమస్య శాశ్వత పరిష్కారంలో అధికారపక్షం విఫలం అయ్యారని సీపీఐ మున్సిపల్ పక్ష నాయకుడు వై.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట వినూత్న నిరసన తెలిపారు. మున్సిపాలిటీలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర కష్టాలు పడుతున్నారని, అయినా ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఖాళీ కుండలతో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ చారీ, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ పోటీలకు క్రీడాకారిణులు ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



మహిళ జాతీయ స్థాయి హాకీ పోటీలకు కొత్తగూడెంకు చెందిన వి.హర్షిత, రిషితారెడ్డిలు ఎంపికైనట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భట్టు ప్రేంకుమార్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ ఎంపికల్లో అద్భుతమైన ప్రదర్శన కనపర్చిన జిల్లాకు చెందిన వర్షిత, రిషితారెడ్డిలు తెలంగాణ రాష్ట్ర తుది జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకు ఏపీలోని కాకినాడలో నిర్వహిసునతన్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు మేనేజర్‌గా కొత్తగూడెంకు చెందిన జాతీయ హాకీ క్రీడాకారిణి పూర్ణిమ వ్యవహరించడం పట్ల హాకీ అసోసియేషన్ చైర్మన్ పల్లపోతు వాసు, కోచ్ ఇమాం, లగడపాటి రమేష్, సలీంఖాన్, రాజ్‌కుమార్, కృష్ణకుమారి, కవిత, మంజుల, రాజకుమారి, రవికుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## ధ్యానం అందరూ అలవాటు చేసుకోవాలి

సుజాతనగర్, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

ధ్యానం అందరూ అలవాటు చేసుకోవాలని అనేక లాభాలు ఉన్నాయని శ్రీ పిప్పిళ్ల ప్రసాద్ భీమవరం ధ్యానరత్నం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర స్వామి శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివ ధ్యాన సంకీర్తన భజన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు పాటలతో సంగీతంతో ధ్యానం గురించి వచ్చిన భక్తులకు వివరించారు. హనుమంతరావు, చిట్టిబాబు, ప్రశాంతి, పార్వతి, భూదేవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



తెలంగాణ అభివృద్ది ప్రధాత, తెలంగాణ జాతిపిత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. యువకులు, బీఆర్ఎస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్, ఎంపీపీలు భూక్యా సోనా, బాదావత్ శాంతి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహనమంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, సొసైటీ వైస్ చైర్మన్‌లు కూచిపూడి జగన్, వజ్జా రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 3 క్వింటాళ్ల నిషేదిత గంజాయి పట్టివేత

**- గంజాయి విలువ రూ.60 లక్షలు**

**- తమిళనాడు నంబర్ గల మహేంద్ర మాంజో కారులో తరలింపు**

**- పరారైన నింధితులు**

**- ఎట్టకేలకు పట్టుకున్న ఆళ్లపల్లి ఎస్సై రతీష్**

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



తమిళనాడు నంబర్ టీఎన్ 22 డీఆర్ 5953 నంబర్ గల కారులో నిషేదిత 3 క్వింటాళ్ల గంజాయిని పాల్వంచ పోలీసుల అనుమానా స్పద స్థితిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా కారు ఆగకపోవడంతో వెంబడించినా దొరకలేదు. పాల్వంచ కిన్నెరసాని వైపు తిరగగానే ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో గంజాయితో ఉన్న కారు ఉల్వనూరు అటవీ మార్గాన నుంచి చింతకుంట గ్రామ అటవీ మార్గాన వెంకటాపురం ఆళ్లపల్లి వస్తున్న కారును ఎస్సై రతీష్ తన సిబ్బందితో చేజింగ్ చేయగా కారులో ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పారిపోయారు. దీంతో ఎస్సై రతీష్ వారిని వెంబడించి పట్టుకున్నారు. ఒక వ్యక్తి నూనావత్ భరత్‌ను అదుపులోకి తీసుకోవడంతో అసలు విషయం బయటికి వచ్చింది. ఆ కారులో మూడు క్వింటాళ్ల గంజాయి ఉందని, ఆ ఇదనదరు వ్యక్తులతో నూనావత్ భరత్ 32 ఇతను నల్గొండ, నూనావత్ సుమాన్ ఇతనిది హైదరాబాద్. గంజాయితో ఉన్న కారును ఆ వ్యక్తిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇల్లెందు డీఎస్పీ ఎస్‌వీ రమణమూర్తి, సీఐ ఇంద్రసేనారెడ్డిలకు సమాచారం ఇచ్చారు. ఎస్సై రతీష్, సిబ్బంది అరుణ్‌లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీను, ఉపేందర్, శివకృష్ణ, నాగేశ్వరరావు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన ప్రజాప్రతినిధులు, అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:

మండలంలోని శ్రీనగర్ పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతికి పాల్పడిన ప్రజా ప్రతినిధులు, అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని శ్రీనగర్ పంచాయతీ పరిధిలో సుమారు రూ.1.50 కోట్ల అవినీతి జరిగిందని, ఆర్‌టీఐ 2005 సమాచార హక్కు చట్ట ప్రకారం అధికారుల ధృవీకరించిన ఈ రోజు వరకు అధికారులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా దుర్వినియోగమైన రూపాయలను రికవరీ చేయకపోవడం అత్యంత హేయమైన చర్యగా సీపీఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నుంచి మంచికంటి భవన్‌లో మండల కమిటీ సమావేశం వాంకుడోత్ అమర్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... పంచాయతీ పరిధిలో జరిగిన రూ. కోటి 50 లక్షల అంకెలతో సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎందులో ఎంత అవినీతి జరిగిందని లేకుండా బినామీ పేర్లతో వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద డబ్బులు డ్రా చేసుకున్నారని అధికారులు ధృవీకరించిన అధికారుల ముందు అవినీతికి పాల్పడిన వారు వాంగ్మూలం ఇచ్చినా వారిపై కలెక్టర్, పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం అనేది శోచనీయమని, సమగ్రంగా విచారణ జరిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని దుర్వినియోగమైన డబ్బులు ప్రభుత్వం రికవరీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పునపల్లి నాగేశ్వరరావు, వాంకుడోత్ కోబల్, కరణం వీరభద్రం, నల్లమల్ల సత్యనారాయణ, కీసరి ఆదినారాయణ, నూనావత్ సూర్య, ధరావత్ వెంకన్న, తేజ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర మహోత్సవం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:



మండలంలోని తెలగరామవరం గ్రామంలో గత నాలుగు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ సీతారామలక్ష్మణ హనుమాన్ ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గ్రామంలో వేద పండితులు మంగళవాయిద్యాల నడుమ విగ్రహాల ఊరేగింపును వేద పండితులు కొడమంచిలి రాధాకృష్ణశర్మ దగ్గరుండి పూజలు చేయిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామంలోని మహిళలు అందరూ బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహోత్సవ నిర్వాహకులు చావల పురుషోత్తంరావు, చంద్రగిరి హరికృష్ణ, శ్రీనివాసరావు, చావల శ్రీనివాసరావు, వినోదారావు, నారాయణ, మిర్యాల వెంకన్న, తోట శ్రీను, పొలిశెట్టి వీరయ్య, యాసారపు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వమత ఆచారాల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

**చంద్రుగొండ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను చంద్రుగొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారా వెంకటేశ్వరరావు (బాబు) ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రుగొండ ప్రధాన సెంటర్లలో మండల బీఆర్ఎస్ కార్యకర్తలు మధ్య భారీ కేక్‌ను కట్ చేశారు. ముందుగా సర్వమత పెద్దలు ఆచారాలతో ప్రత్యేకంగా ప్రార్ధనలు నడుమ అదే రోజు జన్మదిన వేడుకలు జరుపుకోపోతున్న ఓ చిన్నారి చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేయించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మన సీఎం కేసీఆర్ జరుపుకోవాలని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని సర్వమత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు పూజలు చేయించడం జరిగిందన్నారు.

**- ఇదిలా ఉండగా... మండలంలో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న వర్గపోరు...**



చంద్రుగొండ మండలంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో వర్గపోరు రోజురోజుకు పెరుగుతున్నట్లు కేసీఆర్ పుట్టినరోజు వేదిక అయింది. అందుకు నిదర్శనంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్లలో కేక్ కట్ చేసేనత మరోక వర్గం అనగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉపతల ఏడుకొండలు వర్గీయులు ఆధ్వర్యంలో బస్టాండ్ ఏరియాలో భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ మండలంలో అధికార పార్టీలో వర్గపోరు అలాగే కొనసాగుతున్నట్లుగా తేటతెల్లమవుతోంది. ఇదిలా ఉండగా చంద్రుగొండ పాత బీఆర్ఎస్ నాయకులు పాత్వ కోసం కష్టపడి పార్టీని కష్టకాలంలో కాపాడిన నాయకులను నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో వారు కూడా మరొక నాయకుడు అనగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడినడ నియో జకవర్గ స్థాయి దమ్మపేటలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి మండలం నుంచి వందల సంఖ్యలో జన సమీకరణ చేసి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. మరో ఆరు నెలల్లో ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితు లను చక్కదిద్దకపుతే అందుకు ఆయన తగిన మూల్యం చెల్లించకపోవడం తప్పదని ఎమ్మెల్యే అనుచరులే బహిరంగంగానే చర్చించుకోవడం చూస్తే రాబోయే ఎన్నికల్లో మండలంలో అధికార పార్టీకి గడ్డుకాలం మొదలవుతుందనే విశ్లేషకులు చర్చించు కుంటున్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో పోటీపోటీగా బైక్ ర్యాలీలు

### - పలుచోట్ల ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రస్తుత ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ వర్గీయులు ప్రధాన రహదారిపై పోటాపోటీగా బైక్ రానయలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వర్గీయులు క్యాంపు కార్యాలయంలో ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఎదలపల్లి వీరభద్రం, పొన్నెకంటి సతీష్‌కుమార్‌లు పాల్గొన్నారు. మదన్‌లాల్ వర్గీయుల ం ర్యాలీగా బయల్దేరి వైరాలో నిర్వహిస్తున్న కేసీఆర్ జన్మదిన వేడు కలకు బయల్దేరి వెళ్లారు. పాపకొల్లు ఉమా సోమలింగేశ్వర స్వామి దేవాల యంలో గ్రామ టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆలయం ప్రాంగణంలో పూజలు చేశారు. అభిషేకాలు చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్య క్రమంలో రామిశెట్టి రాంబాబు, ఆలయ కమిటీ చైర్మన్ కొడుమూరి కోటేశ్వరరావు, షేక్ సుభాని, ధరావత్ రవీంద్రబాబు, కడియాల పుల్లయ్య పాల్గొన్నారు.

## పాలకోయతండా వాసుల గోడు వినేదెవరు

### - అభివృద్ధికి ఆమడ దూరంలో పాలకోయతండా
### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**పాల్వంచ, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:** పట్టణంలోని కలెక్టరట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న పాలకోయతండాలో సమస్యలు విలయతాండవం చేస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి పాలకోయతండాలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వనమా తన పుట్టిన గడ్డగా చెప్పుకునే పాల్వంచ పట్టణంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసినా స్థానికుల కనీస సౌకర్యాలు తీర్చలేకపోయారని మండిపడ్డారు. ఇక్కడ ఎనిమిది నెలలుగా మంచినీరు రాకున్నా పట్టించుకునే వారే లేరని అన్నారు. మంచినీరు కోసం తాండా వాసులు పరిస్థితి శీతాకాలంలోనే ఇలా ఉంటే మరి వేసవి కాలంలో వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందన్నారు. వెంటనే వారి సమస్యలను తీర్చాలని కోరారు. భూక్యా కళావతి, భగవత్, సరిత, నాగేశ్వ రరావు, షాకీరా బేగం, గుగులోత్ దీప, అజ్మీరా పద్మాలు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం కేసీఆర్

### - బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

**జూలూరుపాడు, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, పక్క రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి మన వద్ద జరగడం లేదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. మండల కేంద్రమైన జూలూరుపాడులో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం పక్కా గృహాలను కోట్లల్లో మంజూరు చేసి నిధులను విడుదల చేసిందని, యూపీలో పేద ప్రజలకు 50 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చారని, మన పక్క రాష్ట్రం ఏపీలో కూడా 30 లక్షల ఇళ్లు నిర్మించుకున్నారని, కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్ర ఈ రోజు వరకు కూడా గ్రామీణ ప్రాంతాల్లో 40 వేల ఇళ్లు కూడా నిర్మించలేదని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ఇంత వరకు రుణమాఫీ చేయలేదని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం అత్యవసరం కానీ తెలంగాణ పట్టించుకోవట్లేదని, రైతులకు 24 గంటలు కరెంట్ ఎక్కడా రావడం లేదని, చాలా మంది వృద్ధులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, పుల్లారావు, గోపాలరావు, నరేష్, వందన సుబ్బు, కిరణ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదెకరాలు ఎలా సరిపోతాయి?

**ఖమ్మం, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బ్యూరోలు, స్టాఫర్లు, డెస్క్, వీడియో, చిన్న పత్రికలు, స్వతంత్ర జర్నలిస్టులనే తేడా లేకుండా.. గ్రామీణ, మున్సిపల్, నగర ప్రాంత వారనే వ్యత్యాసం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్ల స్థలాలు, పట్టాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతరత్ర సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం ముఖ్యమంత్రిని కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు తెలిపారు. నగర జర్నలిస్టుల కోసం ఐదెకరాల ఎన్నెస్పీ స్థలం కేటాయిస్తూ గురువారం జీఓ వెలువడిందని, నగరంలో 300కు పైగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఈ స్థలం మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఒక్కొకరికీ 200 గజాలు ఇవ్వాలని కోరారు. వీటన్నింటికంటే ముందు ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించిన విధివిధానాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇళ్లస్థలాల పట్టాల విషయంలో కొనసాగుతున్న ప్రక్రియ పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. జర్నలిస్టులు గందరగోళం, అపోహలకు లోనవుతున్నారని తెలిపారు. నగరంలోని కొందరు జర్నలిస్టుల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించడం, మరికొందర్ని విస్మరించటంతో మిగిలిన వారి పరిస్థితి ఏమిటో అర్థకం కావట్లేదన్నారు. జర్నలిస్టుల కోటాలో స్థలం ఇస్తున్నట్లు జీఓ వెలువడగా బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన) తరహా విచారణ నిర్వహించి, వివరాలు, ఆధారాలు సేకరించడం వెనుక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎన్ని గజాల స్థలం, ఏ ప్రాతిపాదికను కేటాయిస్తారో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. జర్నలిస్టుల ఆదాయ, స్థిరచర ఆస్తుల వివరాలు సేకరించడం మరిన్ని అనుమానాలుక తావిస్తోందన్నారు. అలాగే ఇండిపెండెంట్ జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, ఇతర వర్కింగ్ జర్నలిస్టులందరితో పాటు మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్లపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు, నాలుగు విడతలు అంటే న్యాయపరమైన అవరోధాలు ఏర్పడే అవకాశం లేకపోలేదని అనుమానం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వాలు 20 ఏళ్లుగా హామీ ఇస్తూనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి ఇటీవల ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటనతో జర్నలిస్టులు సంతోషపడ్డారని తెలిపారు. కానీ ఈ ప్రక్రియ కొనసాగుతున్న తీరును చూసి ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. వీటన్నింటికీ పరిష్కారం చూపించి వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల క్రియను సజావుగా ముగించాలని సీపీఎం డిమాండ్‌గా పేర్కొన్నారు.




## సేంద్రీయ వ్యవసాయంతోనే అధిక లాభాలు : ఏఈవో

**ములకలపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రైతులు సేంద్రీయ వ్యవసాయం సాగుచేస్తే అధిక లాభాలు పొందవచ్చని ఏఈవో రమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్త జిన్నెలగూడెంలో గుడ్ షఫర్డ్ సంస్థ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశువుల వ్యర్ధాలు, కుల్లిన గడ్డిని ఉపయోగించి సేంద్రీయ ఎరువును తయారుచేసుకోవచ్చని, ఈ ఎరువును పొలాల్లో చల్లడం ద్వారా భూమి సారవంతం అవుతుందని, తద్వారా పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నీటి నిల్వ పద్ధతులు, కాలానికి అనుగుణంగా పంటలు వేయడం గురించి వివరించారు. ప్రభుత్వం అందించే రైతుబంధు, రైతుబీమా పథకాల గురించి అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ నిర్మల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాల్వంచలో హాత్ సే హాత్ జోడో యాత్ర

**పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 17 - ప్రభాతవార్త:** ఏఐసీసీ, పీసీసీ పిలుపులో భాగంగా హాత్ సే హాత్ జోడో యాత్ర పాల్వంచ పట్టణంలోని జగ్గుతండాలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతు ప్రచారం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. మోసపూరిత కేసీఆర్ సర్కార్ అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, అసంపూర్తిగా సాగునీటి ప్రాజెక్టులను వదిలిపెట్టి కాళేశ్వరం రూపంలో లక్ష కోట్ల రూపాయలను దండుకొని, పోడు భూములకు పట్టాలిసానతమని చెప్పి అమాయక ఆదివాసీ బిడ్డలను మోసం చేసిందని అన్నారు. నూకల రంగారావు, సేవ్యా, చారీ, పైడిపల్లి మనోహర్‌రావు, బద్ది కిషోర్, రాముునాయక్‌లు పాల్గొన్నారు.

## పొంగులేటిని విమర్శించడం అంటే సూర్యుని మీద ఉమ్మి వేసినట్టే...!

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి పువ్వాడ అజయ్‌కుమారక్, తాతా మధు, రాములు నాయక్ సహ పలువురు నాయకుల ఆరోపణలను తిప్పికొట్టేందుకు ఈ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, విజయబాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ సహా ఇతర ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడానికి మీ నాయకుడు కేసీఆర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన సంగతి మీకు తెలియదా అని ప్రశ్నించారు. పొంగులేటికి మూడు వేల కోట్ల రూపాయలను కట్టబెట్టారని చెబుతున్న మీరు అందులో వెయ్యి కోట్లు తగ్గించి రెండు వేల కోట్ల రూపాయలను కట్టబెట్టినా శీనన్న ప్రస్తుతం తనకున్న మొత్తం ఆస్తులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. ప్రజారాజ్యంలో టిక్కెట్టు కోసం ప్రయత్నించి టిక్కెట్టు రాని పక్షంలో అమెరికా పారిపోయి కేసుల్లో ఇరుకున్న తాతా మధు అక్కడి నుంచి తిరిగి ఖమ్మం వచ్చి ఏ విధంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, ఎమ్మెల్సీగా, అధ్యక్షుడిగా ఎదిగిన తీరు ఈ జిల్లా ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న తాతా మధుకు అసలు పార్టీ బైలాస్లు ఉన్నాయా లేదా అనే విషయంపైనా కనీస అవగాహన ఉందా అని నేతలు దుయ్యబట్టారు. హుజూరాబాద్, మునుగోడులో ధన రాజకీయాలు చేసింది మీ నాయకుడు కేసీఆర్ కాదా అని విమర్శించారు. వైరా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా లక్షలాది ప్రజల పక్షాన శీనన్న మాట్లాడిన ప్రతి మాటలో వాస్తవాలు ఉన్నాయని తెలిపారు. వాటిని జీర్ణించుకోలేని మీరు నేడు అవాకులు చవాలుకు పేల్చుతున్నారని విమర్శించారు. 2014,2018 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు ఒక్కటంటే ఒక్క సీటును మాత్రమే కట్టబెట్టారని ఈ సారి వచ్చే 2023 ఎన్నికల్లో ఆ ఒక్కటి కూడా బీఆర్ఎస్‌కు దక్కదని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. బహిరంగ చర్చకు రావాలని పిలుస్తున్న తాతా మధు ఆహ్వానాన్ని మేకు సాదరంగా స్వీకరిస్తున్నామని, తేదీ, వేదిక, సమయం మీరు చెప్పినా సరే, మమ్మల్ని చెప్పమన్నా సరేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శీనన్నప ప్రభంజనం ఖాయమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, సురేష్, తిరుమలరావు, జారె ఆదినారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



పినపాక ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జానంపేట రైతువేదికలో సర్పంచ్ బడిసా మహేష్, ఎంపీటీసీ హరీష్, పిఏసిఎస్ అధ్యక్షుడు రవివర్మ, ఆత్మ కమిటీ అధ్యక్షుడు పోనుగోటి భద్రయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ.. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. జానంపేట ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు అమరారం సర్పంచ్ మొగిలిపల్లి నరసింహారావు, ఎంపీటీసీ కాయంశేఖర్, సొసైటీ డైరెక్టర్లు పొనుగోటి కామేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు రాయల సత్యనారాయణ, సాంబశివరావు, బిఆర్ఎస్ మండల నాయకులు కొమరం నారాయణ, గుమ్మడి అశోక్, ధర్మారావు, గుండం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

**- బయ్యారంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు**

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడకలను ఈ బయ్యారం సర్పంచ్ కోరం రజిని ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ మండల నాయకులు కంది సుధాకర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులను స్థానిక సర్పంచ్ కోరం రజని, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, రైతులకు రైతుబంధు, రైతుభీమా, దళిత సోదరులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం రూ.వేలకోట్లు నిధులు మంజూరు చేసి అందజేశారని అన్నారు. ఆడపడుచుల కళ్యాణానికి కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలలో రూ.లక్ష అందజేయడం జరుగుతుందన్నారు. గర్భిణీ మహిళలకు కేసీఆర్ కిట్లు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక సొసైటీ వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.కే.జాంగిర్, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, ముల్లంగి వెంకటరెడ్డి, పార్టీ యువజన నాయకులు పోతునూరి సంతోష్, సోషల్ మీడియా సభ్యులు పాపాల వీరబాబు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యకర్తలు, నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజాకార్యక్రమాల్లో ,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మోర్చే భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ బూర్గంపహాడ్ పోడియం ముత్యాలమ్మ ,మాజీ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోడియం నరేందర్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంఘపు రాంప్రసాద్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉద్యమకారులు తంబళ్ల నాగయ్యలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న బి.శివాజీకు ఘనసన్మానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :




భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న బి.శివాజీకు స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం రాజవీధిలో గల జీయర్‌మఠం నందు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి మఠం అధ్యక్షులు వెంకటాచారి, వికాస తరంగిణి అధ్యక్షురాలు కమల రాజశేఖర్‌లు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. మూడు సంవత్సరాలుగా దేవాలయంలో కార్యనిర్వహణాధికారిగా విధులు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, మూడు ముక్కోటిలు, మూడు శ్రీరామనవమి మహోత్సవాలను నిర్వహించి, అధికారులను, అర్చకులను సమన్వయంతో స్వామి వారి కార్యక్రమాల్ని బి.శివాజీ తన దైన శైలిలో ముందుకు తీసుకువెళ్ళారని కొనియాడారు. భద్రాచలంలో చేసేటువంటి ఇతర సేవా కార్యక్రమాలలో కూడా ముఖ్యఅతిథిగా పాల్గొంటూ అందని మన్ననలు పొందారని అన్నారు. బి.శివాజీ తన శేష జీవితం ఎంతో ఆనందంగా రాముడు ఆశీస్సులతో మంచిగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కో.ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి, ప్రముఖులు తిప్పనసిద్దులు, యోగి సూర్యనారాయణ, పల్లింటి దేశప్ప, పరిమి సోమశేఖర్, ఆర్టీసీ నరసింహారావు, హరిచంద్రనాయక్, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వసంతరావు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ నాగేశ్వరరావు, సీ.హెచ్.శ్రీనివాస్, వేదపండితులు మురళీకృష్ణమాచార్యులు, రామం దేవస్థానం ఈఈ రవీంద్ర, సీసీ అనిల్, వికాస తరంగిణి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.



# నేరడలో శివరాత్రి శోభ

- ముస్తాబైన రామలింగేశ్వర స్వామి ఆలయం
- శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి
- 3 రోజుల పాటు ఉత్సవాలు
- జిల్లా నలుమూలల నుండి తరలనున్న భక్తులు
- ప్రత్యేక ఆకర్షణగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు



చింతకాని, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

మండల పరిధిలో నేరడ గ్రామంలో మహాశివరాత్రి శోభ సంతరించుకుంది. 3రోజుల పాటు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు శివాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. నేడు రాత్రి 8గంటలకు శివాలయ అర్చకులు ఇంగువ విష్ణుశర్మ, ఇంగువ గిరిశర్మలచే శివపార్వతుల కళ్యాణం నిర్వహించనున్నారు.

**- శివరాత్రి విశిష్టత :** శివ అంటే మంగళం అని అర్థం పరమ మంగళకరమైనది. శివ స్వరూపం ఆ పరమశివుని అనుగ్రహం పొందడానికి మనం జరుపుకునే పండుగ మహాశివరాత్రి పురాణాల్లో చెప్పినటువంటి ఈ మహాశివరాత్రిని ప్రతి సంవత్సరం మాఘమాస కృష్ణపక్షంలో చతుర్దశి నాడు జరుపుకుంటాం. శివరాత్రి అంటే మంగళకరమైన శుభప్రదమైన రాత్రి అని అర్థం ఉపవాసం, జాగరణ, మహేశ్వర దర్శనం బిల్వార్చన, అభిషేకం, శివనామస్మరణ వలన అజ్ఞానం తొలగి జ్ఞాన వెలుగు జోతకమవుతుంది. అందుకే ఈ రోజును శుభప్రదమైన రోజుగా భావిస్తుంటారు. ప్రతి మాసంలోను అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశిని మాస శివరాత్రి అని పిలుస్తారు. మాఘమాసంలో వచ్చే మాసశివరాత్రిని మహాశివరాత్రి అని పిలుస్తారు. మాఘమాసంలో బహుళ చతుర్దశి అర్ధరాత్రం రోజున శివుని లింగోద్భావం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ రోజు శివునికి ఎంతో ప్రీతికరమైన రోజుగా భావిస్తుంటారు. అందుకే శివరాత్రి రోజున శివుని లింగాత్మకంగా ఆరాధించిన ఎవరైనా సరే పురుషోత్తముడు అవుతాడని పురాణాలు చెబుతున్నాయి. అయితే శివరాత్రి విశిష్టతకు సంబంధించి మనకు పురాణాలు ఎన్నో గాథలు చెబుతున్నాయి. పురాణాల్లో ఈ పండుగ యొక్క ఉద్భావం గురించి వర్ణించే అనేక కథలు, ఇతిహాసాలు ఉన్నాయి. ఒక కథ ప్రకారం దేవతలు, రాక్షసులు ఒకానొక సమయంలో సముద్ర మదనం చేస్తుండేవారు. ఈ సముద్ర మదనం ద్వారా వారు అమృతాన్ని సంపాదించి దానిని స్వీకరించడం ద్వారా వారికి చావు లేకుండా వరం పొందాలని ఆశిస్తారు. సముద్రంలో చిలికితే అమృతం పొందొచ్చని, దాన్ని చిలుకుతూ ఉంటారు. అలా సాగర మథనం చేస్తున్న సమయంలో ఒక విషపు కుండ సముద్రం నుంచి ఉద్భవిస్తుంది. ఈ విషం మొత్తం ప్రపంచాన్ని నాశనం చేస్తుందని దేవతలు, రాక్షసులు భయభ్రాంతులకు గురౌతారు. వారు సహాయం కోసం శివుని వద్దకు వెళ్ళి శివుని వేడుకుంటారు. అయితే శివుడు ప్రపంచాన్ని రక్షించడానికి ఆ విషం స్వీకరిస్తాడు. కానీ ఆ విషాన్ని మింగకుండ గొంతులోనే ఉంచుకుంటాడు. దాంతో ఆయన గొంతు నీలం రంగుగా మారి నీలకంఠగా పేరుపొందుతారు. శివుడు ప్రపంచాన్ని కాపాడిన రోజు కావడం వల్ల ఆ రోజును శివరాత్రి అని పిలుస్తారు. శివుడు నిద్రపోతే ఆ విషం శరీరంలోకి పాకి మరణిస్తాడని తాను నిద్రపోకుండా ఆ రోజు జాగరణ చేస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన పరమశివుడు తమ గ్రామంలో కొలువై ఉండడం నేరడ గ్రామస్తులు అదృష్టంగా భావిస్తుంటారు. ఒకానొక సమయంలో గ్రామం మొత్తం విష జ్వరాలతో తల్లడిల్లిపోయేదట. ఊరు చివరన లింగాకారంలో ఒక బండరాయి ప్రత్యక్షమవడం గ్రామస్తుడు చూస్తాడు. గ్రామంలో వ్యాధులకు కారణం లింగోద్భవ రూపంలో ఉన్న శివున్ని పట్టించుకోకపోవడం కారణంగా భావించి పెద్ద పెద్ద రాతి బండలతో శివాలయం నిర్మించి శివునికి పూజలు నిర్వహిస్తారు. దీంతో ఆ రోజు నుండి గ్రామంలో నెలకొన్న వ్యాధులు మాయమవుతాయట. నాటి నుండి మహాశివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామి ఆశీస్సులు పొందుతూ ఉంటారు.

**- క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణ**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. మహాశివరాత్రి జాతరలో ఇవి ఎంతో ఆకర్షణగా నిలుస్తుంటాయి.నేతాజీ యువజన సంఘం వారు క్రీడా కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహిస్తూ ఉంటారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొంటూ క్రీడా పోటీలను విజయవంతం చేస్తూ ఉంటారు. ఈ మహాశివ రాత్రి పర్వదినంతో గ్రామమంతా నాలుగు రోజుల పాటు సందడి వాతావరణం నెలకొంటుంది. ఇదే క్రమంలోనే మండలంలో కొదుమూరు శ్రీ అంబిక భ్రమరాంబిక రామలింగేశ్వరస్వామి ఆలయంలో, వందనం పందిళ్ళపల్లి శ్రీ రామలింగేశ్వ రస్వామి, ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుపుకుంటారు.

# ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త : ఖమ్మం ఎన్ఎస్పీ రోడ్ గట్టయ్య సెంటర్‌లో డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ ఆర్టిఫిషియల్ లింబ్స్‌ను డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన తాళ్ళూరి జయశేఖర్ తానా ప్రెసిడెంట్ (యుఎస్ఏ) వారి చేతుల మీదుగా సుమారుగా 30మందికి ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేశారు. వాటి విలువ రూ. 1,20,000వేలు దీనికి అమెరికా నుండి దేశరాజు రవి, పాలువు నగేష్, భారతి, దొడ్డపనేని హరినాథ్‌లు వారి వంతుగా కొంత ఆర్థిక సహాయం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ... డోనర్స్ ఇచ్చిన ప్రతి రూపాయిని నిస్వార్ధంతో ఖర్చు పెట్ట ప్రతి ఒక్క రూపాయికి లెక్క చూపించి నిరుపేదలకు, పేద విద్యార్థులకు అలాగే దివ్యాంగులకు చేరేలా ఎంతో చాకచక్యంగా వినియోగించడం అభినందించవల్సిన విషయమన్నారు. ఇంకా ముందు ముందు ఎంతో మందికి ఈ క్లబ్ ద్వారా



సేవలందించాలన్నారు. దానికి వారి వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తీసుకున్న ప్రతి పాదము కూడా చాలా జాగ్రత్తగా వాడి ఎక్కువ కాలం వచ్చే విధంగా వాడాలని సూచించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ క్లబ్ సేవలు చాలా ఆమోగమని కొనియాడారు. ఈ సందర్భంగా రోటరీ ట్రస్ట్ చైర్మన్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ మాట్లాడుతూ... ఇప్పటిదాకా ఈ ట్రస్ట్ నుంచి 11, 500మందికి ఉచితంగా కృత్రిమ పాదాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వి జగన్నాథం, కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు, పాషా, అసిస్టెంట్ గవర్నర్ పలివేల భూషణరావు, కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు, బి నాగేశ్వరరావు, దర్మారావు, రామకృష్ణ, సుధాకర్, వల్లభనేని రామారావు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ఎంపీ రవిచంద్ర అభిమానుల ఆధ్వర్యంలో

ఖమ్మం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :



రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభిమానుల ఆధ్వర్యంలో ఖమ్మంలో పలు చోట్ల సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని మానసిక వికాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం, పండ్లు పంపిణీ చేశారు. బుర్హాన్‌పురంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ స్కూల్ చిన్నారులతో కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ళు చల్లగావర్ధిల్లాలని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయిస్తున్న ఎంపీ రవిచంద్ర మరింత శక్తి సామర్ధ్యాలు ఇవ్వాలని చిన్నారులు, మానసిక వికలాంగులు ఆశీర్వదించారు.

# బిజేపీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 11వేల శక్తి కేంద్రాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌ను ఏర్పాటులో భాగంగా శుక్రవారం పాత మార్కెట్ రోడ్డు నందు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. శక్తి కేంద్ర ఇన్చార్జి పీసీ కేశవ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యేగా కుంజా సత్యవతి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని వారి కుటుంబాలు తప్ప రాష్ట్రంలోని ప్రజలు ఎవరికి మేలు జరగలేదని కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి తెలంగాణాను దోచుకున్నారని, కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకొచ్చిందని, ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య భీమా పథకాలను తీసుకొచ్చిందని ప్రతి ఒక్కరూ కేంద్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య భీమా పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య భీమా పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు రామ్మోహన్‌రావు, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, గద్దం శ్రీహరి, ముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గొర్రుముచ్చు జయరాజు, బీజేవైఎం జిల్లా నాయకులు మునిసెట్టి నిఖిల్, మండల అధ్యక్షులు అన్నం హరీష్, మణికంఠ, సత్తి, ఎస్ఎల్ఎన్ శర్మ, కొంజర్ల ముక్తేశ్వరరావు, అన్నం సాయిలక్ష్మణ్, వత్స వాయి రామకృష్ణంరాజు, పోలింగ్ బూత్ అధ్యక్షులు అనుబోజు గణేష్‌చారి, బిఎస్ నారాయణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకురాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త,ఫిబ్రవరి 16:



దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు వేల దేవాలయాల నుండి దూప దీప నైవేద్య అర్చకులు సీఎం కేసీఆర్‌కు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయుష్య హోమాలు, రుద్ర హోమాలు, నవగ్రహ హోమాలు, మహా మృత్యుంజయ, పాశుపత రుద్ర హోమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవ చారి, కోశాధికారి ప్రసాద్ శర్మ, అర్చకులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ఎదుట జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి -ఏఎస్పీ

భద్రాచలంరైం, ప్రభాతవార్త: ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) పిలుపు భద్రాచలం కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశం సున్నం ప్రశాంత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు యు.దుర్గారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 20న ఐటిడిఏ ముందు ధర్నాను ఏర్పాటు చేశారని, ప్రభుత్వంపై ఆదివాసీలు హక్కుల కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం 1976లో లంబాడీలను డిఎన్‌టిలుగా కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు అన్యాయం చేస్తే నేడు బిఆర్ఎస్ ప్రభుత్వం మరో 11 కులాలను వాల్మీకి, బోయ, బెదరు, కిరాత నిషాది, పెద్దబోయలు, తలయారి, చెండ్ వాళ్ళు, కైతిలంబాడి, కాట్, మధురలు ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇతర కులాలలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటే ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఆమోదం తెలపాల్సి ఉండగా .. అదేమీ లేకుండా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టడం, ఒక పక్క పోడు భూములకు పట్టాలిస్తాం అంటూ మరోపక్క అడవిపై ఆదివాసులకు హక్కు లేదనటం సమంజసం కాదని, ఆదివాసీ సమాజం ముందు తరాలను ఉద్దేశించి పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు పాయం రాజేష్, దుమ్ముగూడెం మండల నాయకులు మల్లేష, చర్ల మండలం అధ్యక్షులు కుంజ చంటి, కొమరం ముల్లు, మధు, రాధా సుజాత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మండల సాధన దీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మండలం కొమరారంను మండలంగా ఏర్పాటు చేయాలని గత 17 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుండగా, శుక్రవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే నూతన మండలాల ఏర్పాట విషయం అసెంబ్లీలో చర్చించానని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లానని తెలిపారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఇల్లెందు మండలం కొమరారం, టేకులపల్లి మండలం బోడు గ్రామాలను మండలాలుగా ప్రకటించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎప్పటి నుంచో కోరుతకుంటు న్నారని తెలిపారు. కొమరారం మండల విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యేను ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, రైతు సమన్వయ సమితి సభ్యులు పులిగండ్ల మాధవరావు, వైస్ఎంపీపీ పాల్గొన్నారు.




## అవగాహనతో అగ్నిప్రమాదాలను నివారించాలి

**- డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:*



అవగాహనతో అగ్నిప్రమాదాలను నివారించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఓసీ వద్దగల కేఎల్‌పీ మహాలక్ష్మి ఆఫ్‌లోడింగ్ కార్మికులకు అగ్నిప్రమాదాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పనిప్రదేశాలలో రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషిచేయాలన్నారు. తప్పనిసరిగా అన్నిరకాల రక్షణ సూత్రాలను పాటించాలని, ముఖ్యంగా ప్రమాదరహిత గనులుగా మార్చేందుకు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పీవో బి.శ్రీనివాసచారి, గని మేనేజర్ బి.రాజేశ్వరరావు, సేఫ్టీ ఆఫీసర్ ఆర్.భాస్కర్‌రావు, సీహెచ్.సదయ్య, పి.కిరణ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:*



రాష్ట్రముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్‌పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తెలంగాణభవన్ బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. బీఆర్‌ఎస్ అమలుచేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కేసీఆర్‌ను ప్రధానిగా చూడాలని కోరుకుంటున్నామన్నారు. సీఎం కేసీఆర్‌కు ఆభగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

*అశ్వాపురం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త.*



ఖమ్మంలోని ఇంఫాక్ట్ ఫౌండేషన్ సౌజన్యంతో శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కన్‌స్ట్రక్షన్స్ ఆర్థికసాయంతో ఫౌండేషన్ ప్రతినిధి సురేష్ చేతులమీదుగా శుక్రవారం మల్లెలమడుగు,నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. పాఠశాల ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న,ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్‌సాగర్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 20న సీపీఐ జనరల్‌బాడీ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17:*

ఈనెల 20న మణుగూరు గిరిజనభవన్ నందు సీపీఐ పినపాక నియజకవర్గస్థాయి జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి తెలిపారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల బాధ్యులు, ప్రతినిధులు ప్రతిఒక్కరు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్రకార్యవర్గసభ్యులు హేమంతరావు, రావులపల్లి రామ్‌ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎస్కె.షాబీర్‌పాష, సీనియర్ నాయకులు పాలకాలపాటి వెంకటేశ్వరరావు,




రాష్ట్రమహిళాసమాఖ్య సీనియర్ నాయకురాలు పాకాలపాటి లలితమ్మ హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్నా లక్ష్మీకుమారి, సరెడ్డి పుల్లారెడ్డి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, సోందె కుటుంబరావు, మంగి వీరయ్య, తోట రమేష్, అక్కి నర్సింహారావు, ఎస్కె.సర్వర్, ఎస్వీ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల బారిన పడి ప్రజలు మోసపోవద్దు

**-మణుగూరు తహశీల్దార్ నాగరాజు**

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:*



భద్రాద్రి పవర్ ప్లాంట్ కర్మాగారానికి బొగ్గు సరఫరా చేసే రైల్వే లైన్ నిర్మాణం కోసం భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం నుండి పరిహారం పూర్తిగా అందజేయడం జరిగిందని మణుగూరు తహశీల్దార్ నాగరాజు తెలిపారు. కొంతమంది దళారులు రైల్వేలైన్ కోసం ప్రభుత్వం తీసుకున్న స్థలాల పక్కనే ఉన్న ఇండ్లు కూడా పోతాయంటూ పైరావీలు చేస్తూ.. అమాయక ప్రజల దగ్గర డబ్బులు దండుకుంటున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. రైల్వేలైన్ నిర్వాసితుల నుండి తీసుకున్న భూములు,ఇండ్లు తప్పఎవరి భూములు తీసుకోవడం జరగద న్నారు. గ్రామ ప్రజలు దళారుల బారిన పడి మోసపోవద్దని..ె ైల్వేట్రాక్ హద్దులను నిర్ణయించామని,వాటి వరకే ప్రభుత్వం సేకరిస్తుందని, వేరే ఎవరి ఇండ్లు,స్థలాలు కోల్పోవని దళారుల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వకూడదంటూ ప్రజలను కోరారు. ఎవరైనా నష్టపరి హారం ఇప్పిస్తామని వస్తే మా దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ నాగరాజు కోరారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త.*

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకలు శుక్రవారం బీఆర్‌ఎస్ మండల నాయకులు,ప్రజాప్రతినిధులు నేడు మండలంలో పర్యటించనున్న పొంగులేటి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి,మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్యకే ంద్రంలోని రోగులకు,సీతారామపురం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు,పండ్లు,బ్రెడ్లు పంపిణీచేశారు.ఈ కార ్యక్రమంలో జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,మాజీ జెడ్‌పీటీసీ తోకల లత, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్,యువజన విభాగం మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మండల సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు,సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, చిలకా వెంకటరామయ్య,యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు లంకెల రమేష్, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ, నక్కనబోయిన పాపారావు,చుంచు రామ్మూర్తి,గడకారి రామకృష్ణ, ఇసంపల్లి పున్నారావు,మందా హుస్సే న్,మంగళగిరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## టాలెంట్ టెస్ట్‌కు 210మంది విద్యార్థులు హాజరు

*అశ్వాపురం,ఫిబ్రవరి17,ప్రభాతవార్త.*



అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు అశ్వాపురం, మిట్టగూడెం, గొందిగూడెం, సీతారామపురం, మల్లెలమడుగు,నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 210మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు.వారిలో ప్రథమ బహుమతి అశ్వాపురం,ద్వితీయ బహుమతి గొందిగూడెం,తృతీయ బహుమతి మల్లెలమడుగు పాఠశాలలకు దక్కాయి.విజేతలకు ఎస్సై సురేష్‌కుమార్ నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ ఎన్ సత్యప్రకాష్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాల సిబ ్బంది పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులకు బస్‌సౌకర్యం కల్పించడం విశేషం.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేసిన జడ్పీటిసి

*పినపాక ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన పురస్కరించుకుని జెడ్పీటిసి దాట్ల సుభద్ర దేవి వాసుబాబు, దుగినేపల్లి స్వంచ్ మలిపెద్ది సత్యవతి, ఎంపీటీసీ ఎగ్గడి ఉమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం దుగ్నేపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ సంబంధించి ఆల్ ఇన్ వన్ పుస్తకాలను జడ్పీటిసి సుభద్రాదేవి వాసు బాబు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోకల రాజాపతిరావు, బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిల్లం సాంబశివరావు, బత్తుల నందకుమార్, బత్తుల చిన్నలక్ష్మినారాయణ, పిట్టల లక్ష్మీనారాయణ, వేంపల్లి రవితేజ, చెగార్శల సర్పంచ్ గొలుసుల నాగేశ్వరరావు, టి.కొత్తగూడెం గ్రామ అధ్యక్షుడు తొండపు నరేష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# ఇల్లెందులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసిన ఎమ్మెల్యే- ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదిన వేడుకల్ని ఇల్లెందు పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా





ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు (బ్రెడ్స్) పంపిణీ చేశారు. తర్వాత జేకే కాలనీ బస్టాప్ సమీపంలోని మైదానంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించడం కోసం ప్రజలను ఏకం చేసి అనేక పోరాటాలు జరిపిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర సబ్బండ వర్ణాలకి సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తున్న మహనీయుడని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగలా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని అన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం తెలంగాణకు పండుగ రోజని ఆమె అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలు కూడా కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, పుట్టిన రోజు రాష్ట్ర, దేశ ప్రజలకు ప్రత్యేకమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దేనికైనా సిద్ధపడతారని, దేశంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు సీఐ బానోత్ రాజు, రైతుబంధు సభ్యులు పులిగండ్ల మాధవరావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పి.శిరీష్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్, డెండిస్ట్ డాక్టర్ పి.సాయిచరిష్మా, హెడ్‌నర్స్ జగదాంబ,



సూపర్వైజర్ జగదీష్, లాబ్ టెక్నీషియన్ రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నాయకులు సుధీర్ తోత్లా, మనోహర్‌తివారి, పరుచూరి వెంకటేశ్వర్లు, చెరుపల్లి శ్రీనివాస్, యలమద్ది రవి, ఖమ్మంపాటి రేణుక, నెమలి ధనలక్ష్మి, కృష్ణారావు, గిన్నారపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా 69 కిలోల కేక్

ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 69వ జన్మదినం సందర్భంగా ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లోని తెలంగాణతల్లి విగ్రహం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 69 కిలోల కేక్‌ను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కట్ చేశారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన కారణజన్ముడని, దేశప్రజలందరూ సుభిక్షితంగా ఉండాలని భారత్ రాష్ట్ర సమితిని స్థాపించిన నిత్యకృషీవలుడని కొనియాడారు. జన్మదినం సందర్భంగా ఇల్లెందు పట్టణం, మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదివే 305 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మణుగూరు పట్టణం నుంచి క్రియాశీల పాత్ర పోషించిన తన ఉద్యమ సహచరుడు రఫీక్‌పాషా క్యాన్సర్ వ్యాధితో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో గురువారం ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేల నగదు, ఒక క్వింటా బియ్యాన్ని రాజేందర్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పులిగండ్ల మాధవరావు, రంగనాథ్, భావ్‌సింగ్, జానీపాషా, మేకల శ్యామ్, చీమల నాగరత్నమ్మ, జేకే శ్రీనివాస్, వరె శ్రీనివాస్, మునినగంటి శివకృష్ణ, రామచంద్రారెడ్డి, మహేందర్, రాచపల్లి శ్రీనివాస్, మహేష్, ముత్తయ్య, పూర్ణాచారి, రేణుక, ధనలక్ష్మి, కొక్కు సరిత, పాల్గొన్నారు.





**పదో వార్డులో.......** ఇల్లెందు పదో వార్డులో ఆవార్డు కమిటీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మెరుగు కార్తీక్, వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అంజిబాబు, జబ్బార్, సతీష్, వసంత్, సత్యనారాయణ, వెంకన్న, భద్రం, సత్యం, రాజేశ్వరరావు, ఆర్కే, శ్రీకాంత్, మాడిశెట్టి రాజు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఇల్లెందు, ప్రభాతవార్త : కేసీఆర్ తలపెట్టిన కల్యాణలక్ష్మి పథకం దేశంలోనే గొప్ప పథకంగా నిలిచి పోయిందని, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శుక్రవారం ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. నిరుపేదింట్లో ఆడపడుచులు ఘనంగా పెళ్లి జరుపుకోవాలన్న ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలను ప్రవేశపెట్టి, రూ.50 వేల నుంచి రూ.1,00116 పెంచి లబ్దిదారులకు అందిస్తూ కల్యాణ కాంతులు నింపుతున్నారని కొనియాడారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, రైతు సమన్వయ సమితి సభ్యుడు పులిగండ్ల మాధవరావు, పీఏసీఎస్ ఛైర్మన్ మెట్ల కృష్ణ, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్‌కుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా,



డీసీసీబి డైరెక్టర్ జగంగం కోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యుడు గాజీ, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో అప్పారావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో చిత్రలేఖన పోటీలు

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 102వ అంశం సందర్భంగా ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల విద్యార్థులకు దేశభక్తిపై చిత్రలేఖన పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశభక్తి గల జాతీయ నాయకుల భావాలని, జాతీయ సమైక్యత కోసం జాతీయ భావన చిత్ర లేఖలు విద్యార్థి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ చిత్రలేఖన పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్ జీవితాలపై అవగాన ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, డ్రాయింగ్ టీచర్ జి.లక్ష్మినారాయణ, స్టాఫ్ సెక్రటరీ డి.మేరి పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలపడం సీఎం కేసీఆర్‌కే చెల్లుతుందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు.సీఎం కేసీఆర్ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య రాధ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి బొమ్మెర వరప్రసాద్, బోడ బాలునాయక్, జిల్లా నాయకులు కంభంపాటి చంద్రశేఖర్, బానోత్ రామనాయక్, భూక్య సైదులునాయక్, ఉపాధ్యాక్షులు చీమల సత్యనారాయణ, మండలయూత్ ప్రెసిడెంట్ బర్మావత్ శివకృష్ణ, సర్పంచ్‌లు బోడ సరిత, మాలోత్ సురేందర్, అల్యానాయక్, ఉపేందర్‌బాబు, ఎంపీటీసీ బాలకృష్ణ, ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, ప్రచార కార్యదర్శి ఇస్లావత్ బాలు,జాటోత్ నరేష్‌నాయక్,తేజావత్ రవినాయక్, భూక్య రాజానాయక్, మౌలాన, బానోత్ రాజేందర్, అనంతుల శ్రీనివాసచారి, భూక్య పాపానాయక్, కుమ్మరి కిరణ్, సక్రు, హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగభసమేశ్వర స్వామి జాతర ప్రారంభం

టేకులపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఇప్పల తండాలో కొలువైన లింగభసమేశ్వర (లింగ బాప్ప) జాతర శుక్రవారం ఆలయ పూజారి శ్రీనునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది.ఈ జాతరకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆనంతరం హోమగుండం కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాతిరాంనాయక్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూల్‌సింగ్ సాదు, గ్రామ పెద్దలు లక్ష్మణ్, మంగీలాల్, రాజు, సురేష్ లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



టేకులపల్లి,ప్రభాతవార్త: మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీలో ఐదు లక్షల వ్యయంతో మంజూరైన అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పనులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య శంకుస్థాపన శుక్రవారం చేశారు. ఆనంతరం గ్రామంలోని యువకులు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేసి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనెం రాంబాయి,వార్డు సభ్యులు, నాయకులు కోరం సురేందర్, ఈది గణేష్, మోకాళ్ల పోశాలు, భూక్య సర్దార్, రావూరి సతీష్, చందర్‌సింగ్ , గద్దం మధురెడ్డి, తులసిరాం తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల ప్రదాతకు అడుగడుగునా జననీరాజనాలు

## నియోజకవర్గానికి 16 కోట్ల నిధులు మంజూరు చేయించిన యంయల్ఏ



దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :

అభివృద్ధి అంటే ఇలా ఉంటుందని ప్రజలకు రూచి చూపించారు, గతంలో అశ్వారావుపేట నియోజకవర్గానికి ఎవరూ చేయలేనంతగా సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టి, అధికార బిఆర్‌యస్ పార్టీ నుండి అతి సునాయసనంగా నిధులను మంజూరు చేయించి, అతి మారుమూల పల్లె గ్రామాలలో సైతం సిసిరోడ్లను వేయించిన ఘనత ప్రస్తుత శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తన స్వంతం చేసుకున్నారు గనుకనే జనం అడుగడునా నీరాజనాలు పడుతూ స్వాగతిస్తున్నారని ఓ సిసి రోడ్డు శంఖుస్థాపన కార్యక్రమం నిరూపించింది. శుక్రవారం స్థానిక మండల పరిదిలోని గుండెపట్వారిగూడెంలో 25 లక్షల రూపాయలను సిసిరోడ్లకు మంజూరు చేసి, ఓ సిసిరోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినోత్సవం సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు కానుకగా ఈ గ్రామంలో సిసిరోడ్లను మంజూరు చేయించానన్నారు. అదే విదంగా నియోజకవర్గానికి మూడు విడతలుగా మొత్తం మీద దాదాపుగా 16 కోట్ల వరకు సిసిరోడ్లకే మంజూరు చేశామన్నారు. అవి గాక వివిద భవన నిర్మాణ సముదాయాలకు 9కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అశ్వారావుపేట మండలంలో దిబ్బగూడెం, గాండ్లగూడెం, గుర్రాలచెరువు, కోయరంగాపురం, మొద్దులమడ, పాండ్డిగూడెం పంచాయితీలకు భవననిర్మాణాలు, దమ్మపేట మండలంలో అల్లిపల్లి, పూసుకుంట, సీతారాంపురం, శ్రీరాంపురం, వడ్లగూడెం, పంచాయితీలో భవననిర్మాణాలు, ములకలపల్లి మండలంలో పాతగుండాలపాడు, గుట్టుగూడెం, పాతగంగారం, చౌటుగూడెం, రామచంద్రాపురం, ప్రాసుగూడెం, పంచాయితీలకు భవనాలు, అన్నపురెడ్డి మండలంలో తొట్టిపంపు పంచాయితీ, చంద్రుగుండ మండలంలో మంగయ బజార్ పంచాయితీ లకు భవన సముదాయల నిర్మాణాలకు నిధుల మంజూరు చేశారన్నారు. అదే విదంగా గతంలో ఎన్నడూ లేని విదంగా, ఎక్కడా లేని విధంగా అశ్వరావుపేట నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ప్రత్యేక చొరతీసుకుంటున్నట్లు తెలిపారు. వీటితో పాటుగా పోడు భూముల పట్టాల సమస్యలను కూడా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. నేడు ముష్టిబండ, వడ్లగూడెం రహదారి మధ్యలో ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయానికి కోటి రూపాయల నిధులతో సిసి రోడ్డు వేయడానికి శ్రీకారం చుట్టి శంఖుస్థాపన చేయనున్నారని మెచ్చా తెలిపారు. త్వరలోనే ఇప్పటి వరకు పూర్తయిన సిసిరోడ్లకు ప్రారంభోత్సవాలను చేస్తామన్నారు. ఇంకా ఎక్కడైనా చిన్నా చితక కొసర పనులుగానీ, సిసిరోడ్డు పనులుగానీ మిగిలిఉంటే తన దృష్టికి నేరుగా తెలియజేయాలని ,పరిష్కార మార్గాలను అన్వేషించే పనిలో ఉంటామని, ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించడం పట్ల ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్‌యస్ నాయకులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు అధికారులు , ముఖ్యంగా పంచాయితీ రాజ్‌శాఖ ఎఇఇ శ్రీధర్ వెంట ఉన్నారు.

## తల్లాడలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

తల్లాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్‌లు వనిగండ్ల అలేఖ్య, జొన్నలగడ్డ కిరణ్, నాయకులు డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, పెరిక నాగేశ్వరరావు, గుడ్ల వెంకటేశ్వర్లు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కే.సి.ఆర్ జన్మదిన వేడుకలు

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



కే.సి.ఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండలాధ్య క్షుడు బోయినపల్లి సుధాకరరావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు, కే.సి.ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌యం.పి.పి రామారావు, నాయకులు, పాల్గొన్నారు.

## నేడే శివపార్వతుల కళ్యాణం



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో నేడు నిర్వహించనున్న స్వామివారి కళ్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. శుక్రవారం మంగళ తోరణాలతో ప్రారంభమైన ఉత్సవాలలో యాగశాలప్రవేశం, కాలభైరవ పూజ, ధ్వజారోహనం, సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. నేడు అనగా శనివారం తెల్లవారు జామునుండి ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు, బలిహరణ ం, రాత్రి స్వామివారి కళ్యాణంకన్నుల ప ండుగగా నిర్వహించనున్నారు, ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేయు భక్తులకు ఎటువంటి ఇబ్బందులుతలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ తెలియజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినోత్సవం సందర్బంగా స్దానిక బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో మండల పార్టీ ఆధ్వరనంయలో శుక్రవారం జన్మధిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెంలో కరుణ వృద్దాశ్రమంలో మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని వృద్దులకు అందజేశారు. పార్టీ ఆపీసులో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి ఎన్నం శ్రీనివాస్‌రెడ్డి, యువజన అధ్యక్షులు కొండపాటి సాంబశివరావు, వైస్ ఎంపీపీ సూరనేని రామకోటేశ్వంర్, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, స్దానిక ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, కత్తుల పెద్ద గోపవరం ఎంపీటసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, రాయన్నపాలెం సొసైటీ అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, వీసనవోలు సొసైటీ అధ్యక్షులు కుడుముల మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ హుస్సెన్, దేవరకొండ రవి, శీలం ఉమామహేశ్వరి, గుర్రాల పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బుడిగెల్లి ప్రకాష్, భాస్కర్‌రావులు కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శైవ క్షేత్రాలు



కామేపల్లి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :

ఆది దంపతులైన శివపార్వతుల కళ్యాణ ఉత్సవాలకు కామేపల్లి మండలంలో శివాలయాలు ముస్తాబైయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని కామేపల్లిలోని బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో శుక్రవారం నుండి కళ్యాణకృతువులు ప్రారంభమైయ్యాయి. నవగ్రహ పూజ, మండపారాధన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అగ్నిప్రతిష్ట, వాస్తు హోమం, చండిహోమం, మూలమంత్ర హోమాలు నిర్వహించారు. శనివారం అభిషేకాలతో పాటు సాయంత్రం శివపార్వతుల కళ్యాణం జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. బలగం బార్గవశర్మ, అర్చకస్వాములు తుంగతుర్తి సాయి, రామకృష్ణ, నర్సింహాశర్మ నేతృత్వంలో ఉత్సవాలు నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.




## డిసిసిబి చైర్మన్‌ను కలిసిన మండల నాయకులు

దమ్మపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంను దమ్మపేట మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరావు, మందలపల్లి యాదవ సంఘ నాయకులు తొర్లపాటి సత్యనారాయణలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని ఆయన కార్యాలయంలో కలుసుకొని ఏజెన్సీలో అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణాలు మంజూరి చేయించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కూరాకుల తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## లబ్దిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

మండలంలోని పలువురు లబ్దిదారులకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మెచ్చా చేతుల మీదుగా మండలంలోని 26 మంది లబ్దిదారులకు మంజూరి కాబడిన చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్ళిన తహశీల్దార్ చల్లా ప్రసాద్‌ను సమావేశంలో శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు మందపాటి రాజమోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి:శీలం కోటారెడ్డి



తల్లాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని సర్పంచ్ శీలం కోటారెడ్డి అన్నారు. మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో కార్యదర్శి కటికి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో వార్షిక ప్రణాళికను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కటికి శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం తాళ్ళూరి వెంకటప్పయ్య, ఉపాధ్యాయులు శర్మ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్‌కు ఆదరణ



**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17**

కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వైరా నియోజకవర్గ ఇంచార్జి దారావత్ రామ్మూర్తి నాయక్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజులలు అన్నారు. కారేపల్లిలో శుక్రవారం ఆప్‌సే హాత్ జోడో కార్యక్రమానికి సంబందించి కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్య ్యంగా మానిఫెస్టోను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌పార్టీకి జనాదరణ ఉందన్నారు. రైతులకు రెండు లక్షలు రైతు ఋణమాఫీతోపాటు రూ 500లకే గ్యాస్ సిలండర్‌ను అందజేస్తూ ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దు చేస్తుందన్నారు ఇంటిస్తలం గల ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించటంతో పాటు ఎకరానికి రూ. 15వేల రైతుబంధును అందజేస్తుందన్నారు. రైతులు, కౌలు రైతులకు రైతు భీమా, రైతుబంధును కాంగ్రెస్ పార్టీ ఇస్తుందన్నారు భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేల ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు పోడు భూములపై గిరిజన ఆదివాసీలకు పూర్తి హాకు ౖలు కల్పిస్తామన్నారు. అధికారంలోకి రాగానే 2లక్షల ఉద్యోగవకాశాలు కల్పిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని రైతులను రాజులుగా చూడబోతున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిజమైన బంగారు తెలంగాణను చూస్తామని ఆశాబావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సురేందర్ మణియార్, గడ్డం వెంకటేశ్వర్లు, దారావత్ భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు




## విదుల్లో చేరిన సిఐ

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17**




కారేపల్లి రూరల్ సిఐగా నూనె వెంకటేశ్వర్లు శుక్రవారం విదుల్లో చేరారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న సిఐ ఆరీఫ్ ఆలీఖాన్ జగిత్యాలకు బదిలీచేసారు. పిఎస్‌బి 3లో విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లును కారేపల్లికి బదిలీచేసారు కాగా కారేపల్లి ఎస్ఐ పి రామారావు, పోలీసు సిబ ్బంది సిఐకు పుష్పగుచ్చం అందించి స్వాగతం తెలిపారు.

# ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17**

బిఆర్ఎస్ పార్టీ స్థాపించి సంక్షేమ పథకాలను అమలుచేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని మండల పారీ ్టఅధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిపి మాలోతు శకుంతల, సీనియర్ నాయకులు ముత్యాల సత్యనారాయణ, రావూరి శ్రీనివాసరావులు అన్నారు. కారేపల్లిలో ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో 800 బైక్‌లతో కారేపల్లి పెట్రోల్ బంక్ నుండి పోలీస్‌స్టే ్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేస్తూ తెరాస పార్టీ ఉన్నతిని తెలిపారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి బాణాసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. బంగారు



తెలంగాణ సాధనకు నిరంతరం శ్రమిస్తున్న కెసిఆర్ పాలన జనరంజకంగా ఉందన్నారు. వేలాది కోట్ల వ్యయంతో సాగు నీటి ప్రాజెక్టులు ఏర్పాటుచేసి బీడు భూములను సస్యశ్యామలంగా చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రైతుల సమస్యే ప్రధాన ఎజెండాగా భావించి రైతులకు ప్రతి ఏడాది ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడంతోపాటు రైతుభీమా వంటి సౌకర్యాలు కల్పిస్తూ సబ్సీడి ధరలకు విత్తనాలను అందజేస్తున్నారన్నారు. దళితుల సంక్షేమం కోసం దళితబందును ఏర్పాటుచేసి ఆర్థిక అసమానత లను తొలగించే క్రమంలో కెసిఆర్ అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా మారారన్నారు. నేటి తెలంగాణ రాష్ట్రంలో గత 70 ఏళ్ల క్రితం చేయలేనన్నిపనులు ఈ 8 ఏళ్లలోనే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పూర్తిచేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస రావు, అజ్మీర వీరన్న, మండల ప్రధానకార్యదర్శి ఇస్లావత్‌బన్సీ లాల్, తోటకూరి రాంబాబు, అడ్డగోడ అయిలయ్య పప్పుల నిర్మల, మండల బిసి అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, గుగులోతు రమేష్, బిందె రమేష్, ఆదెర్ల రామారావు, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, అజ్మీర అరుణ, పద్మామోహన్, మాజీ ఎంపిపి బానోతు పద్మావతి, తోటకూరి శోభారాణి, ఆపీస్

## సమ్మక్క సారలమ్మ గద్దెకు విరాళం

**కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17**

సింగరేణి మండలం గుంపెళ్లగూడెంలో నూతనంగా ఏర్పాటుచేసిన సమ్మక్క-సారలమ్మ గద్దెల నిర్వాహకులకు మాదారం ఎంపిటిసి బాగం రూపానాగేశ్వరరావు దంపతులు రూ. 15వేలను వితరణగా అందజేసారు. అనంతరం సమ్మక్క సారలమ్మకు బోనాలు సమర్పించి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఎస్సై వీరప్రసాద్‌కు ఘన సన్మానం

**వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



వైరా సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ శాఖమూరి వీరప్రసాద్ లా అండ్ ఆర్డర్ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ఆయన సమర్ధతకు గుర్తింపుగా మండల పరిధిలోని పాలడుగు గ్రామానికి చెందిన యూత్ అధ్యక్షులు రాయల కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో ఎటువంటి సమస్య తలెత్తినా సమర్ధవంతంగా వ్యవహరించి సమన్వయంతో కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. సన్మానించిన వారిలో మోదుగు జానయ్య, పుట్టా మస్తాన్, మోదుగు హుస్సేన్, మోదుగు రవి, కొంగల వీరయ్య,వేల్పుల క్రాంతి,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మదన్‌లాల్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

*- తనికెళ్ల నుంచి వైరాకు భారీ బైక్ ర్యాలీ -సర్వమత ప్రార్ధనలో నిర్వహించిన మదన్‌లాల్ -జనసంద్రంగా మారిన వైరా రింగు రోడ్డు*

**వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిజర్ల మండలం తనికెళ్ల వదనద నుండి పెద్ద ఎత్తున సుమారు 5000 బైక్‌లతో భారీ జన సమూహంతో వైరా రింగు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు మదన్‌లాల్ బైక్ ర్యాలీకి స్వాగతం పలుకుతూ కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైరా రింగు రోడ్డు వద్ద వేలాది మంది కార్యకర్తల సమక్షంలో బానోతు మదన్‌లాల్ కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్‌డే కెసిఆర్ సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రింగు రోడ్డు జనసంద్రంగా మారింది. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి బానోతు మదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం



లెక్కచేయకుండా దీక్ష చేసి కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఉద్యమంతో నా ప్రాణం ముఖ్యం కాదు అంటూ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అని మదన్‌లాల్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని ఈ దేశానికి మరెన్నో సంక్షేమ పథకాలు అందించాలని ఆయన ఆరోగ్యంగా ఉండాలని, భారతదేశ అభివృద్ధి మరో



మలుపురాయిని నిర్మించబోతున్నారని, దేశ భవిష్యత్తు కోసం దేశంలో సంక్షేమ పథకాలు అమలు కోసం బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. అనంతరం సర్వమత ప్రార్ధనలో భాగంగా వైరా మసీద్ గండగలపాడు షిరిడి సాయి మందిరం, శాంతినగర్‌లోని చర్చి నందు మదన్‌లాల్ ప్రార్ధనలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురం జాతరకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం

**వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



వైరా పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల18న వైరా బస్టాండ్ నుండి స్నానాల లక్ష్మీపురంకు టిఎస్ఆర్‌టిసి మధిర డిపో నుంచి 6 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని మధిర డిపో మేనేజర్ దేవదానం పేర్కొన్నారు. ఈ బస్సులు వైరా పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా స్నానాల లక్ష్మీపురంంనకు ప్రతి 30 నిముషాలకు ఒక బస్సు చొప్పున ఉదయం 2.30 గంటల నుండి స్వామి వారి కళ్యాణం అయ్యేంత వరకు ఆ తర్వాత స్వామి వారి గుడి నందు నిద్ర చేయు వారి కోసం స్నానాల లక్ష్మీపురం నందు నైట్ ఆల్డ్ బస్సులను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలందరూ ఆర్‌టిసి బస్సుల్లోనే ప్రయాణించి ఆర్‌టిసి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## శ్రీనివాస్‌రెడ్డి నీ అడ్రస్ ఎక్కడ

**వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అడ్రస్ లేదని వైరా ఎమ్మెల్యే రాములునాయక్ ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ పుట్టినరోజున పురస్కరించుకొని కేక్ కటింగ్ చేసిన అనంతరం మాట్లాడారు. వైష్ణవి మిల్క్ ఫ్యాక్టరీ వద్ద నుండి మధిర క్రాస్ రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. రక్తదానం శిబిరం ప్రారంభించారు. శ్రీనివాస్‌రెడ్డికి రాజకీయ జీవితం ఆయనకే అర్థం కావట్లేదని అన్నారు. ఆయనని దశదిశ దిక్కులేని రాజకీయాలని ఎద్దేవ చేశారు. రాజకీయాల్లో క్యారెక్టర్ పోతే తిరిగి సంపాదించుకోలేమని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వదిలి వెళ్లిన వారు విజ్ఞతతో వివరించాలని అన్నారు. పనికి మాలిన మాటలు మాట్లాడవద్దని



ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంపిపి వేల్పుల పావని, కొణిజర్ల జెడ్పిటిసి పోట్ల కవిత, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మచ్చా వెంకటేశ్వరరావు, పోట్ల శ్రీనివాసరావు, పసుపులేటి మోహన్‌రావు, కౌన్సిలర్ పవిత్రకుమారి, ఎంపిటిసిలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును పరిశీలించిన డిఈవో

**వైరా, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:**



వైరా మండల కేంద్రంలోని రెబ్బవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీస్ సోమశేఖరశర్మ పరిశీలించారు. కంటి వైద్యనిపుణులు వుండ్రు శ్యామ్‌బాబును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. తదనంతరం కంటి పరీక్షలు చేయించుకొని ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం చెప్పిన కంటి వెలుగులో పరీక్షలు చేయించుకొని ఉచితంగా కళ్ళ అద్దాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉదయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

కల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధకులు, తెలంగాణ అభివృద్ధి ప్రధాత, భారత రాష్ట్రసమితి అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట



వీరయ్య ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి, ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో సీఎం జన్మదినం సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటి ఆధ్వర్యంలో వారికి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలతో పాటు, మళ్ళీ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అన్ని పథకాల గురించి చెప్పాలంటే పేజీలు, పేజీలు చాలవని, చెప్పుకుంటే పోతే గంటలు పడుతుందని అన్నారు. రాబోవు రోజుల్లో కూడా సీఎం కేసీఆర్ నాయకత్వంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,



ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, జట్పీ మండల కోఆప్షన్ సభ్యులు, ఇస్మాయిల్, కమ్లి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల



సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు దేవరపల్లి భాస్కరరావు, మేకల కృష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంబాబు, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటి చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, పుసునూరి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు రావి సూర్యనారాయణ, సింగిసాల పద్మ ప్రసాద్, శీలం సత్యనారాయణరెడ్డి, గంగవరపు శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, పోట్రు కిరణ్, మండల రైతు సంఘం అధ్యక్షులు కర్నాటి జయబాబురెడ్డి, మండల దేవాలయ కమిటి మెంబర్లు బాణోత్ బాలు, అజ్మీరా జమలయ్య, ఖమ్మంపాటి పుల్లారావు, చారుగుండ్ల సందీప్, సీహెచ్. కిరణ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, ఏనుగుల అంజి, రామవరపు ప్రసాద్, మల్లాది బసవయ్య, రాంబాబు, ఐలూరి నాగిరెడ్డి, బీరవల్లి పురుషోత్తం, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎఫ్ఎల్ఎన్ తీరును పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్

పెనుబల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



మండల పరిధిలోని సూరయ్య బంజర (హెచ్‌డబ్ల్యూ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్టేట్ అబ్జర్వర్ కె. బాలమురళి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం నడుస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల పనితీరు, రికార్డుల నిర్వహణ, మౌలిక సదుపాయాలు తదితర విషయాలు పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా 1 నుండి 5వ తరగతులకు తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులలో అంశాలను విద్యార్థులు అందరూ చాలా చక్కగా చదివారు. అడిగిన ప్రతి ప్రశ్నకు జవాబులు చెప్పగలిగారు. పాఠశాల నిర్వహణ చాలా బాగుందని, విద్యార్థుల ప్రగతి బాగుందని ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్, సహోపాధ్యాయులు టి. జయలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి హుస్సేన్ తదితరులున్నారు.

## డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలి



తల్లాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిసిసిబి బ్యాంక్, నాబార్డ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ లావాదేవీలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రకథ రూపంలో బ్యాంక్ లావాదేవీలు, ఏటిఎం కార్డు, ఫోన్‌పే తదితర వాటిపై విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు కౌన్సిలర్ మురళీ మోహన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన ఎంపిపి



కల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఎంపిపి బీరవల్లి రఘు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు హాజరు కాని వారు హాజరు పట్టికలో హాజరైనట్లు ఉండటాన్ని చూసిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులను గట్టిగా మందలించారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, తాళ్ళూరు అచ్చయ్య తదితరులున్నారు.

## ఘనంగా పెడకంటి దంపతుల వివాహోత్సవం

కల్లూరు, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ప్రతాప్ ల్యాబ్ అధినేత, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మాధురిల వివాహోత్సవ వేడుకలు వారి నివాస గృహంలో అభిమానుల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేకంగా రామకృష్ణ దంపతులకు స్వీట్ తినిపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, బోబోలు లక్ష్మణరావు, ఇస్మాయిల్, కమ్లి, కొరకొప్పు ప్రసాద్, ఉబ్బన వెంకటరత్నం, మేకల కృష్ణ, అయిలూరి సత్యనారాయణరెడ్డి, బొల్లెపోగు రామకృష్ణ, రావి సూర్యనారాయణ, సీహెచ్. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ నీలాద్రీశ్వరస్వామివారి కళ్యాణం



పెనుబల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

మండల పరిధిలోని నీలాద్రి గ్రామంలో గల శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత శ్రీ నీలాద్రీశ్వరస్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చరణలతో హోమం, స్వామివారి కళ్యాణం, వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహిస్తామని శివరాత్రి మహోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, ధర్మకర్త మండలి సభ్యులు కలిసి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ ఆలయానికి వచ్చే సుమారు 20 వేల మంది భక్తులకు దాతల సహాయ సహకారాలతో మహా అన్నదానం నిర్వహించబడుతుంది. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుమారు రూ. 50 లక్షలతో ఆలయ అభివృద్ధి పనులు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో కొండ చర్యలు పనులు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు వార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్ళ సంవత్సరాలు కలిగిన పురాతన దేవాలయం చక్కని ప్రకృతి చుట్టూ అడవి అందాలతో వందలాది భక్తులకు దర్శనమిచ్చే ఈ నీలాద్రీశ్వరుడు ఎంతో మహిమ కలవాడు అంటూ ఆలయ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

## టిబి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్‌లు

తల్లాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త



టిబి పేషెంట్లలో మనోధైర్యం నింపేందుకే ఫుడ్ బాస్కెట్ అందిస్తున్నట్లు తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ తెలిపారు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అందిస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ టీబీ వ్యాధిగ్రస్థులకు రాజ్యసభ సభ్యులు అందిస్తున్న న్యూట్రిషన్ ఫుడ్ బాస్కెట్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ ఫుడ్ బాస్కెట్‌లో మంచి నూనె, కందిపప్పు, బెల్లం, రైస్, ఇడ్లీ రవ్వ, పల్లీలు, గోధుమ పిండి, మిల్క్ పౌడర్ ఉంటాయని పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కొత్తా పెద్ద పుల్లయ్య, టిబి సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ వై సురేష్, ఫార్మసిస్ట్ రవి, ల్యాబ్ టెక్నీషియన్ కాద్రి పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెనుబల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ె మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రసాద్, ఎంపిపి గౌరవ సలహాదారులు లక్కినేని వినీల్, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, మండల ప్రజాప్రతినిధులు, పెనుబల్లి ఎంపిటిసి చీపు లక్ష్మీకాంతం, వియం. బంజర్ గ్రామ సర్పంచ్ భూక్య పంతులి, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కారాయిగూడెం సొసైటీ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, మండల మైనార్టీ అధ్యక్షులు గౌస్, ముత్యం సత్యనారాయణ, షేక్ చాంద్‌పాషా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం



తల్లాడ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త

చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ మారెళ్ళ మమతలు అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థి గొడ్ల నిఖిల్‌కు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగల్ల రవి సహకారంతో ప్రవాస భారతీయుడు అంజు కతరుక ఆర్థిక సహాయంతో వీల్‌చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడైన గొడ్ల నిఖిల్‌కు తరగతిలో నిత్యం సహకరిస్తున్న ఆరుగురు విద్యార్థులకు బహుమతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు, ఇంఛార్జి హెచ్‌ఎం మాదినేని నరసింహారావు, వైస్ సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, చేతన ఫౌండేషన్ నిర్వాహకులు షేక్ రషీద్, చంద్రకాని నవీన్, దొడ్డా సీతారామయ్య, ఉపాధ్యాయులు పులి వెంకటేశ్వర్లు, యం.యం. రాజకుమారి, టి. సునీత, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ సహకారమే కేసీఆర్ లక్ష్యం

## కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కందాళ విజయమ్మ

తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :

బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి, కందాళ విజయమ్మ కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రాష్ట్రంలో కేసీఆర్



ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పదకాలు ప్రవేశపెట్టి ప్రజలు ఆర్దికంగా ఎదిగేందుకు కృషిచేస్తూ బంగారు తెలంగాణ సహకార దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. పాలేరులో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నియోకవర్గం స్పందించి వారి సమస్యలను పరిశీలించడానికి కృషిచేస్తున్నారన్నారు. రానున్న అసెంబ్లీ ఎలక్షన్‌లో కందాళ ఉపేందర్‌రెడ్డిని అఖండ విజయంతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రంమలో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణగోపాలకృష్ణ, మండల కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు కేశరాజు శ్రీలత, శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు బానోత్ రవి, ఎర్రగడ్డ గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ అంబేద్కర్, కొక్కిరేణి ఉప సర్పంచ్ ఉపేందర్, చంద్రుతండా సర్పంచ్ మందానాయక్, పరికపల్ల చంద్రశేఖర్, కొప్పుల వెంకట్రావన, బండ్ల సురేష్, గుజ్జా రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికమే గీటు రాయిగా సంక్షేమ పధకాలు అమలు

## లబ్ధిదారులే ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకోవాలి
## రూ.5 కోట్ల 30లక్షల విలువైన డబుల్‌బెడ్ రూమ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:

పేదరికమే గీటు రాయిగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలకు అతీయుతంగా ఎ న్నో సంక్షేమ పధకాలు ప్రవేశ పెడుతున్న దేశంలోనే ఏకైక ముక్యమంత్రి కసీఆర్ అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నరు. పేదవాడి సొంత ఇంటి కళ నెరవేర్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పైసా ఖర్చు లేకుండా రూ. 5 కోట్ల 30లక్షల విలువైన 96 గృహాలను సిఎం జన్మదినం రోజు శుక్రవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి పట్టణ శివారు జేవీఆర్ పార్కుకు ఎదురుగా నూతనంగా నిర్మించిన 96 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం పంపిణీ అనంతరం తహసీల్దార్ టి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో దాదాపు 4 వేల మంది నిరుపేదలు ఉన్నప్పటికీ ఈ ఇల్లు పొందదానికి 96 మంది అర్హులను రాజకీయాలతో ప్రమేయం లేకుండా అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని, లబ్దిదారులు బినామీలకు చోటు లేకుండా ఎవరికి కేటాయించిన ఇళ్లలో వారు నివశించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. పేద ప్రజల సొంతింటి కళ



నెరవేర్చాలని ఎంతో ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని ఒకొక్క ఇంటికి రూ. 5 లక్షల 30 వేలు ప్రభుత్వం వెచ్చించి పేదవాడైన లబ్దిదారుల దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా గృహ ప్రవేశానికి ఆ దంపతులకు పసుపు కుంకమ కింద చీర, సారె, ఇంటి పట్టా వారి పేరిట మున్సిపాలిటీ రికార్డులో నమోదుచేయించి విద్యుత్, నీటి, తదితర సౌకర్యాలతో వారిచే గృహప్రవేశం మాత్రమే చేయించే ఎక్కడ లేని ఈ పధకం దేశంలో ఈ రాష్ట్రంలో మాత్రమే అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే సండ్ర గుర్తు చేశారు. గత రెండేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో ఆర్దిక వ్యవస్థ కుంటుపడినప్పటికీ కూడా రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మీ,, షాదీ ముభారక్, రైతు బంధు, రైతు భీమా, డబుల్ బెడ్ రూమ్ తదితర పథకాలు నిలుపుదల చేయకుండా నిర్విరామంగా పధాలు కొనసాగించిన గొప్ప మానవతావాది ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రజల అభివృద్దే నా ధ్యేయంగా అని పనిచేసే ఈ ప్రభుత్వాన్ని



లబ్దిదారులు గుండెల్లో పెట్టుకొని ప్రభుత్వానికి భరోసా కల్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలరాణి గణేష్, తహసీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె. సుజాత, ఐటీడీఏ డీటీ రామిరెడ్డి, ఏఇ సుబ్బరాజు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్. ఎస్. హరికృష్ణారెడ్డి, ఏసీపీ బొజ్జ రామానుజం, సీఐ టికరుణాకర్, బీఆర్‌స్ పట్టణ అ ధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, పార్టీ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, నరుకుళ్ల మమత, షేక్. చాంద్‌పాషా, వీరపనేని రాధిక బాబి, మల్లూరు పద్మావతి, గ్రాండ్ మౌలాలీ, అద్దంకి అనీల్, ఎ. విజయ నిర్మల, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



ముదిగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

మండల బీఆర్ఎస్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ మండల అద్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి ఆస్దనిఎక నాయకులతో కలిసి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున కేక్ కట్ చేసి కేకును , మిఠాయిలను పంచిపెట్టారు. ముదిగొండ, పమ్మి, గంధసిరి, గ్రామ శాఖ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వెంకటగ్, మండల రైతు కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్, మీగడ శ్రీనివాస్‌యాదవ్, మందారపు ఎర్ర వెంకన్న, పచ్చ సీతారామయ్య, బండ్ల వాసు, ఎఎంసీ డైరెక్టర్ పాము, సిల్వరాజు, మాలోజి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లిలో ఉచిత వైద్యశిబిరం



సత్తుపల్లి, ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్ అండ్ ఆర్ సెంటర్ చెరుకుపల్లిలో ఓసీ ప్రభావిత మరియు ప్రభావిత గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన లో భాగంగా శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా కిష్టారం ఓసీ ప్రాజెక్టు అధికారి నర్సింహారావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు బీపీ, షుగర్, జ్వరం వంటి తదితర పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి సర్పంచ్ ఇర్ప లలిత జగదీష్, ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ కృష్ణ, సంక్షేమాధికారి విజయ్ సంధీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.




## శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబైన శివాలయం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామ పరిధిలో ఉన్న వీరకాశి పట్టణంలో ఈ నెల 18న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించబడుతుందని ఆలయ నిర్మాణ ప్రదాత ప్రదాన అర్చకులు దర్మకర్త మరికంటి వీరభద్రస్వామి సుగుణమ్మ గురుస్వామి శకంర్ తెలిపారు. ఈ నెల 18న వేకువజామున నుంచే స్వామివారికి పంచాభిషేకాలతో అర్చన శనివారం రాత్రి విద్యుత్ దీపాలతోయ అలంకరించిన మండపంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించబడతాయని, అనంతరం లింగోదారణ కార్యక్రమం ఉంటుందని, దీనికి పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్దప్రసాదాలు పుచ్చుకొని శివపార్వతుల కృపకు పాత్రులు కావాలని సూచించారు. వీరకాశి పట్టణంలో శివపార్వతు లను దర్శించుకొని మొక్కకునే వారికి భక్తుల కోరికలను కోరుకున్న వారి కోరికలను కొంగు బంగారం లాగా శివపార్వతులు తీరుస్తున్నారు.

## పేద ప్రజల కోసమే కంటి వెలుగు పథకం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కంటి వెలుగు పథకం రూపుదిద్దుకుందని ఎంపీపీ బోడ మంగీలాల్ అన్నారు. బాలాజీ నగర్‌తండా గ్రామంలో గురువారం కంటి వెలుగును ప్రారంభించారు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు, మందులు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చెయించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరా, వైద్యాధికారి రామారావు, సర్పంచ్ మాలోత్ భారతి, బిక్షం, ఎంపీటీసీ భూక్యా శాంత, మోహన్, పంచాయితీ కార్యదర్శి సోనాలి, కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డా॥ రాజశేఖర్ గౌడ్ దంపతులు ఔదార్యం



ముదిగొండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :

మండలంలోని మల్లారం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టు మీద నుంచి కిందపడిన జక్కి వెంకయ్య గౌడ్, జెక్కి పెద్ద సైదులు గౌడ్‌లను శుక్రవారం జాగృత్ ట్రసన్ట వారు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ చైర్మన్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ డా॥ కె రాజశేఖర్‌గౌడ్ దంపతులు చేతుల మీదుగా ఇరువురి కుటుంబ సభ్యులకి రూ. 5వేలు చొప్పున ఆర్దిక సహాయాన్ని అందజేశారు.

**- కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు....**

డా॥ రాజశేఖర్ గౌడ్ దంపదులు జాగృత్ ట్రస్ట్ పేరుతో ఎంతో మంది కష్టాలలో ఉన్న గౌడ్ అన్నలకు పేద విద్యార్థులకు ఆర్దిక సహాయం చేయడం చాలా ఆనందదాయకమని, జిల్లాలోని మారుమూల గ్రామమైన మల్లారం గ్రామానికి చెందిన దంపతులతో వచ్చి సహాయం చేసిన వారిని మరువలేమని కుటుంబ సభ్యులు దంపదతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రంమలో ట్రస్ట్ సభ్యులు కేశగాని నర్సింహారావు, వెంకట్‌గౌడ్, వాసు, వెంకటేశ్వర్లు, సైదులు, సాయిబాబా, మరికంటి శ్రీనివాసరావు, గౌడ్,మరికంటి వెంకట్‌గౌడ్, సైదులు,నరేష్ పాల్గొన్నారు.

# హత్యకేసులో నలుగురు నిందితులకు జీవితఖైదు



**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 17 – ప్రభాతవార్త:**

పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలో 2015 సంవత్సరంలో హత్య కేసులో నలుగురు నింధితులకు జీవితఖైదు విధిస్తూ గౌరవ కొత్తగూడెం సెషన్స్ కోర్టు జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ తీర్పు చెప్పారు. పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లెల నాగేశ్వరరావు హత్యకేసులో వారి కుటుంబ సభ్యుల ఫిరానయదు మేరకు క్రైం నంబర్ 393/15, యూ/ఎస్, 134, 120(బీ), 302, ఆర్/డబ్ల్యూ 149 ఐపీసీ నమోదు చేయబడిన కేసులో విచారణాధికారిగా సీఐ షుకూర్ వ్యవహరించారు. గౌరవ తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్ సూచనలతో నేరస్తులకు ఖచ్చితంగా శిక్షపడేలా కృషి చేయడంలో భాగంగా ఈ కేసులో ముఖ్య సాక్షులను ఇటీవల జిల్లా ఎస్పీ వినీత్ ధైర్యాన్ని నింపి నింధితులకు శిక్షఫడే విధంగా చేశారు. కోర్టు వారికి సరైన పత్రాలను సమర్పించడమే కాక, నింధితులకు శిక్ష పడే వరకు ఈ కేసులో పోలీసులు కృషి చేశారు. ప్రతీ కేసులో ధైర్యంగా సాక్షులు ముందుకొచ్చి నేరస్తులకు శిక్ష ఫడే విధంగా చేసి బాధజతులకు అండగా నిలబడాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో నింధితులకు శిక్షఫడే విధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణ, పాల్వంచ సీఐ నాగరాజు, ఎస్సైలు నరేష్, ప్రవీణ్, కోర్టు కానిస్టేబుల్ వెంకయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన వైద్యాధికారులు

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మం దలంలోని స త్యనారాయణ పు రం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ప రిధిలోని ఆర్. కొత్తగూడెం గ్రా మపంచాయతీ ఎం పీ యూపీ ఎస్ దానవాయిపేట కంటి వెలుగు పరీక్ష కేంద్రంను వైద్యాధికారులు శుక్రవారం సంద ర్శించారు. సందర్శించిన వారిలో పీ.వో, సీహెచ్ఐ డా.బాలాజీనాయక్, పీవో, ఎంసీ హెచ్ డా.చైతన్య, డా.దివ్యనయన, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ శ్యాంప్రసాద్. సీహె చ్వో నాగభూషణం, డీపీఎంవో సత్యనా రాయణ, హెచ్ఈవో బాబురావు, ఆశా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలం మోతెగడ్డ వీరభద్రస్వామి దేవాలయంలో నిర్వహించే శివరాత్రి ఉత్స వాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి సూచించారు. ఉత్స వాల ఏర్పాట్లను ఆమె శుక్రవారం పరిశీలించారు. స్థానికులతో పాటు ఛత్తీస్ఘడ్, ఒడిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆ దిశగా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆలయ సమీపంలో అవసరమైన ప్రాంతాలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు గోదావరిలోకి దిగకుండా చూడాలని, గత ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో వ్యవహరించి ఉత్స వాలను విజయ వంతం చేయాలని సూచించారు. బూర్గం పహాడ్ తహసిల్దార్ భగవాన్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్‌రావు, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, సర్పంచ్‌లు పోతునూరి సూరమ్మ, కొర్సా లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్‌లకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రమ్మణ్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, పినపాక నియోజకవర్గ స్టీరింగ్ కమిటీ సభ్యులు మేడారం లక్ష్మీనారాయణరెడ్డి, పినపాక నియోజకవర్గం యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావు, సర్పంచ్ సిరిపురపు స్వప్న, అంజనపురం సర్పంచ్ భారతి, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ పోడియం ముత్యాలమ్మ, టిఆర్ఎస్‌కేవీ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, ఉద్యమాకారుడు పోడియం నరేంద్ర, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్కే సాధిక్, టౌన్ ప్రెసిడెంట్ సోహెల్‌పాషా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వలదస్ సలయా, బీసీ సెల్ నాయకులు చేతుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో అన్ని రకాల మందులు

**- బ్లెడ్ టెస్టులకు బయటకు పంపితే కఠిన చర్యలు ఉంటాయి**

**- వైద్యసిబ్బంది రోగుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి**

**- అడ్మిస్ట్రేషన్‌లో లోపాలుంటే సరిచేసుకుంటాం**

**- డీసీహెచ్ఎస్ రవిబాబు**



**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 17ః**

ఆస్పత్రిలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయని, బ్లడ్ టెస్టుల కోసం రోగులను బయటికి పంపితే కఠినచర్యలు ఉంటాయని, ప్రైవేటు ఆస్పత్రికి రిఫర్‌చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని డీసీహెచ్ఎస్ రవిబాబు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు వందపడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆస్పత్రిలో 24గంటలు వైద్యులు, వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులపట్ల సిబ్బంది మార్యాదగా నడుచుకోవాలన్నారు. వైద్యసేవల విషయంలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి మాత్రమే పంపించాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రికి రిఫర్‌చేస్తే క్రిమినల్‌కేసులు ఉంటాయన్నారు. ఆస్పత్రిలో పూర్తిస్థాయి సిబ్బంది లేని కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని, అవసరమైన వైద్యపరికరాలను సమకూర్చుకుంటామన్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో లోపాలుంటే సరిచేసుకుంటామన్నారు. ఆస్పత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని, పాముకాటు, కుక్కకాటు, కోతి కరిచినప్పుడు అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ నెల 11న రేష్మ అనే మహిళకు ఆపరేషన్ నిర్వహించామని, ఆపరేషన్ తర్వాత 24గంటలు క్షేమంగా ఉన్నారన్నారు. ఆతర్వాత ఆమెకు కడుపునొప్పితో పాటు కడుపుబ్బరంగా ఉండడంతో భద్రాచలం ఆస్పత్రికి పంపామన్నారు. భద్రాచలంలో వైద్యం అందించేలోపే మరణించిందన్నారు. ఆపరేషన్ సమయంలో చిన్న బ్లెడ్‌సెల్స్ లీక్ కారణంగా బ్లీడింగ్ అయ్యుంటుందన్నారు. పూర్తి రిపోర్టు వచ్చాక వివరాలు తెలియజేస్తామన్నారు. నర్సులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

## అందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ మండలాలలో వివిధ శాఖలలో పనిచేయు చున్న ఉద్యోగులు, గిరిజన సంక్షేమ శాఖ గురుకులం, ఆశ్రమపాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, ఐటిడిఏ కార్యాలయంలో పనిచేయుచున్న యూనిట్ ఆఫీసర్లకు, వివిధ శాఖలోని ఉద్యోగులకు, సిబ్బందికి మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలి పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబంలోని సభ్యులందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని తెలుపుతూ మరో కసారి శివరాత్రి పండుగ శుభాకాంలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## ప్రాక్టికట్ పరీక్షలను పరిశీలించిన డీఐఈవో సులోచన రాణి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రాక్టికల్స్ ఈ నెల ఫిబ్రవరి 15,16,17,19,20 తేదీలలో ప్రాక్టి కల్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో జనరల్ విభాగంలో ఎంపీసీ సెకండ్ ఇయర్ 45 మంది విద్యార్థిని విద్యార్థులు, బైపీసీ విభాగంలో సెకండ్ ఇయర్ 30 మంది విద్యార్థిని, విద్యార్థులు, ఒకే విభాగంలో సీడీ ఎం ఎల్‌టీ 60 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షకు హాజరు అయినట్టు కళాశాల ఛీఫ్ సూపరింటెండెంట్ ప్రిన్సిపల్ జీ.చిన్నా తెలిపారు. ఈ క్రమంలో కళాశాలలో జరుగుతున్న జనరల్, ఒకేషనల్ ప్రాక్టీకల్ పరీక్షలను డీఐఈవో సులోచన రాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీఈసీ మెంబర్ ప్రిన్సిపల్ యూసుఫ్ కళాశాలలో ప్రాక్టీకల్ జరుగు విధానం, విద్యార్థుల క్రమశిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీటీ విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మ ధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయ ంత్రం 5 గంటల వరకు ప్రాక్టికల్స్ జరుగుతున్నాయని విద్యార్థులు క్రమం తప్పకుండా పరీక్షలకు సంబంధించిన రికార్డులను మర్చిపోకుండా జరుగు తున్నాయని విద్యార్థులు తప్పకుండా పరీక్షలకు సంబంధించిన రికార్డులను మర్చిపోకుండా తమ వెంట తెచ్చుకోవాలని, పరీక్షా కేంద్రానికి అర్ధగంట ముందు చేరుకోవాలని, కళాశాల ప్రిన్సిపల్ జీ.చిన్నా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## బిజేపీతోనే అభివృద్ధి సాధ్యం

**-బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ మీడియా సెల్ కో.ఆర్డినేటర్ రంగా కిరణ్**

**సారపాక, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిజేపీతోనే సాధ్యమని తెలంగాణలో బిజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు మద్దతు పలకాలని ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ మీడియా సెల్ కో.ఆర్డినేటర్ కే.వీ.రంగాకిరణ్ అన్నారు. బూర్గంపహాడ్ మండలం పరిధిలోని తాళ్లగొమ్మూరు శక్తి కేంద్ర కేంద్రం ఇంచార్జ్ కేశగాని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఐటీసీ తాళ్ళగొమ్మూరు గేటు వద్ద బిజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రజాఘోష బిజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కే.వీ.రంగాకిరణ్, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రవే శపెట్టి అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల గురించి వివరించారు. కరోనా కష్టకాలంలో ప్రజలందరికి ఉచితంగా నరేంద్రమోడీ బియ్యం అందజేసినట్లు తెలిపారు. కార్మికుల సంక్షేమం కొరకు ఈ శ్రామిక్ పథకం కింద కార్డు పంపిణీ చేసి వారికి ఏమైనా ఇబ్బందులు జరిగినప్పుడు ఈ పథకం ద్వారా ఆర్థికంగా లబ్ది పొందవచ్చునని తెలియజేశారు. అలాగే రూ.12ల వార్షిక ప్రీమియంతో రూ.2లక్షల భీమా సదుపాయాన్ని ప్రధాని ప్రవేశపెట్టారని, దానిని అందరూ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెజ్జం శ్రీనివాస్‌రెడ్డి, పినపాక అసెంబ్లీ మాజీ కన్వీనర్ బాలునాయక్, పినపాక అసెంబ్లీ ఫుల్ టైమర్ కొండి ప్రభాకర్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.